@vaartanews @mvnewstv www.mivaartanews.com

# మీ మన వార్త

TGBIL/25/A0512

AP EDITION

విజయవాడ

ప్రతి అక్షరం... ప్రజల కోసం

శనివారం 24 అక్టోబర్ 2026

సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త తెలుగు డిజిటల్ దినపత్రిక
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# కూటమిలో సీట్ల సర్దు'పాట్లు'

- ప్రధాన సవాలుగా రెబల్ అభ్యర్థుల బెడద
- చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమైన పవన్‌కల్యాణ్, మాధవ్
- స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసిన వేళ, కూటమి పార్టీల మధ్య సమన్వయమే కీలకంగా మారింది
- సీఎం చంద్రబాబుతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



**అమరావతి**

స్థానిక పోరులో సీట్ల లెక్కలు కూటమి నేతలకు అసలు పరీక్షగా మారాయి. ఆశావహుల ఒత్తిళ్లు, రెబల్స్ బెడద, మిత్రపక్షాల డిమాండ్ల మధ్య సీట్ల సర్దుబాటుపై చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ కసరత్తు చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో ఎవరికి ఎంత వాటా స్థానిక బలాబలాల ప్రాతిపదికన పంపకాలు ఎలా ఉండబోతున్నాయి అన్నది ఇప్పుడు కూటమి రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. పవన్‌తో భేటీ తర్వాత చంద్రబాబు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తోనూ ప్రత్యేకంగా సమావేశమవడంతో సీట్ల సర్దుబాటుపై చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల గడువు - మిగతా3లో

## విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలి



- వికసిత్ భారత్ 2047 దిశగా అడుగులు వేయాలి
- సమాజంలో తలెత్తుతున్న కొత్త సవాళ్లు, రుగ్మతలను ఎదుర్కోవడంతో పాటు దేశాన్ని విభజించే శక్తులకు వ్యతిరేకంగా ప్రజలంతా ఏకం కావాలి
- గడిచిన దశాబ్దాల్లో కాలం మారింది
- దేశం ముందు కొత్త సవాళ్లు తలెత్తాయి
- కొత్త సామాజిక రుగ్మతలు బయటపడ్డాయి



## ఆఖరి రోజు నామినేషన్ల పర్వం

- టీడీపీ, వైఎస్సార్సీపీ శ్రేణుల మధ్య స్వల్ప ఘర్షణలు
- స్వల్ప ఘర్షణలు మినహా పరిషత్ పోరుకు ఆఖరి రోజు నామినేషన్ల ఘట్టం ప్రశాంతంగా ముగిసింది
- కొన్నిచోట్ల టీడీపీ, వైఎస్సార్సీపీ నేతలు గొడవకు దిగగా పోలీసులు వెంటనే చెదరగొట్టారు.



## లైసెన్స్‌కు కొత్త రూల్స్

- డ్రైవింగ్ టెస్ట్ పాస్ మార్కులు 75 శాతానికి పెంపు
- భారతీయులు, విదేశీయులకు జారీ చేసే లేదా రెన్యూవల్ డ్రైవింగ్ లైసెన్సుల కోసం వేర్వేరు రంగుల పథకాలను ప్రవేశపెట్టాలని కేంద్రం భవన
- విదేశీయులను సులభంగా గుర్తించేందుకు వీలుగా ఈ ప్రత్యేక రంగుల విధానాన్ని ప్రతిపాదించింది

## భారత్ లక్ష్యంగా చేసుకున్నది కాదు



- అమెరికా వర్క్ వీసా రూల్స్‌పై రూబియో
- అమెరికా జాతీయ ప్రయోజనాలకు, ముఖ్యంగా కార్మికులకు ప్రాధాన్యం ఇస్తోందని రూబియో స్పష్టం

## పెరుగుతున్న వాయు కాలుష్యం



- హైదరాబాద్, సంగారెడ్డిలో జాతీయ పరిమితి కంటే 33.3 శాతం ఎక్కువ
- తెలంగాణలో హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వాయు కాలుష్యం పెరిగిపోతోంది
- వాతావరణంలో కలుస్తున్న దుమ్ము, ధూళి వల్ల పీఎం
- 10 స్థాయి జాతీయ ప్రమాణాల కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి.



## భారత ఆర్మీకి స్వదేశీ 'నాగాస్త్ర-2' ఆత్మాహుతి డ్రోన్లు

- 60 నిమిషాల పాటు గాల్లో ఉండేలా డిజైన్
- రక్షణ రంగంలో ఆత్మనిర్భర భారత్ లక్ష్యానికి ఊతమిస్తూ నాగ్‌పూర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ సంస్థ 'నాగాస్త్ర-2' వ్యవస్థను అభివృద్ధి చేసింది.
- సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ సంస్థ తయారీ..

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు



- చంద్రబాబుపై జగన్ ఫైర్
- నామినేషన్ కేంద్రాల్లో వైసీపీ అభ్యర్థులపై దాడులు చేశారన్న జగన్
- వైసీపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపాటు
- సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత కూడా ప్రభుత్వ వైఖరిలో మార్పు రాలేదని విమర్శ

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో రావణకాసుర పాలన నడుస్తోందని ఆయన మండిపడ్డారు. నామినేషన్ కేంద్రాల వద్ద వైసీపీ అభ్యర్థులపై దాడులు చేసి, వారి నామినేషన్ పత్రాలను చించివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ నేతలను పోలీసులు గృహ నిర్బంధం చేయడం, పోలీస్ స్టేషన్లకు పిలిపించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ అక్రమాలపై తాము ఆధారాలు సేకరించి రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ), గవర్నర్‌తో పాటు సుప్రీంకోర్టును కూడా - మిగతా3లో



## దేశం ముందు వాస్తవాలు పెట్టండి

- మోదీకి ఖర్గే మూడు ప్రశ్నలు- చైనా పాలసీపై తీవ్ర విమర్శలు
- భారత విదేశాంగ విధానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విమర్శలు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.
- చైనాకు ఇప్పటికే చాలా క్లీన్ చిట్‌లు ఇచ్చేశారని ఆరోపించారు.
- అరుణాచల్‌లో చైనా సైన్యంతో ఘర్షణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి

# ఏపీలో ముగిసిన 'పరిషత్' ఎన్నికల నామినేషన్ల ఘట్టం




- 25న తుది జాబితా ప్రకటన
- రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది.
- నామినేషన్ల ఘట్టం చివరిరోజున పోలీసులు కేంద్రాల భారీ బందోబస్తు ఏర్పాటు
- నామినేషన్ల చివరి రోజు బాపట్ల జిల్లా చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో సందడి వాతావరణం నెలకొంది

# విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలి

విభజన శక్తులకు వ్యతిరేకంగా సమాజాన్ని ఏకం చేయాలని, ఆత్మనిర్భరత వైపు పౌరులను ప్రేరేపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో తలెత్తుతున్న రుగ్మతలు, కొత్త సవాళ్లను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దిల్లీలోని భారత మండపంలో అక్టోబర్ 23 నుంచి 25 వరకు జరగనున్న చిన్మయ అమృత్ మహోత్సవ్ గ్లోబల్ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. చిన్మయ మిషన్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, అదొక ఆలోచనా విధానమని కొనియాడారు. భారత్ సంస్కృతికి జన్మస్థలమని, దేశ ఉనికికి పునాది అని ప్రధానమంత్రి అన్నారు. “గడిచిన దశాబ్దాల్లో కాలం మారింది. దేశం ముందు కొత్త సవాళ్లు తలెత్తాయి. కొత్త సామాజిక రుగ్మతలు బయటపడ్డాయి. ఈ రోజు, వాటిని పరిష్కరించే బాధ్యత మనందరిపై ఉంది. మనల్ని విభజించాలని చూసే శక్తులకు వ్యతిరేకంగా మనం సమాజాన్ని ఏకం చేయాలి. మన పౌరుల్లో ఆత్మనిర్భరత పట్ల అవగాహన కల్పించి, వారిలో స్ఫూర్తిని నింపాలి. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాధించాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించాలి. ఈ లక్ష్యాల కోసం మనం మరింత చురుకుగా వ్యవహరించాలి.”

వ్యక్తిగత పురోగతి అనేది జాతీయ అభివృద్ధికి ఒక సాధనంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా స్వామి చిన్మయానంద బోధనలను, ఆధ్యాత్మిక వృద్ధిని దేశాభివృద్ధికి అనుసంధానించేందుకు ఆయన చేసిన



కృషిని గుర్తు చేశారు. ‘వయం రాష్ట్ర జాగృయామ్ పురోహితాః’ అనే వేద మంత్రాన్ని చెబుతూ, దేశాన్ని చైతన్యవంతంగా, అభివృద్ధి చెందినదిగా మార్చేందుకు ప్రజలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

“మిత్రులారా మన వేదాలు మనకు ‘వయం రాష్ట్ర జాగృయామ్ పురోహితాః’ అని పిలుపునిస్తున్నాయి. అంటే దేశ శ్రేయస్సును కోరుకునేవారిగా, మనం దేశాన్ని చైతన్యవంతంగా, అభివృద్ధి చెందినదిగా తీర్చిదిద్దాలి. స్వామి చిన్మయానంద తన జీవితాంతం ఈ మంత్రాన్నే స్ఫూర్తిగా తీసుకుని జీవించారు. ఆధ్యాత్మిక విషయాల గురించి ఆయన ఎంతటి అంకితభావంతో మాట్లాడేవారో, జాతీయ అంశాల గురించి కూడా అంతే ఉత్సాహంతో, స్పష్టతతో మాట్లాడేవారు. ఎందుకంటే మన దేశమే మన సంస్కృతికి జన్మస్థానం. పూజ్య గురుదేవ్ స్వామి చిన్మయానందను ఈ రూపంలో చూడటం, ఆయన హోలోగ్రాఫిక్ ప్రతిరూపంతో సంభాషించే అవకాశం లభించడంతో నేను 33 ఏళ్లు వెనక్కి ప్రయాణించినట్లు అనిపించింది. 1993లో వడోదరలో గురుదేవ్‌తో నా భేటీ, మా మధ్య జరిగిన సంభాషణలు, ఆయన చూపిన వాత్సల్యం, ఆయన ఆశీస్సులు అన్నీ ఈరోజు కళ్లముందు కదలాడాయి. ఈ అద్భుతమైన అనుభవాన్ని సాకారం చేసిన చిన్మయ మిషన్ సభ్యులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆ సంభాషణలో ప్రధానాంశం యువశక్తిని పెంపొందించడం, తద్వారా ఒక బలమైన, సమర్థమంతమైన భారతదేశాన్ని నిర్మించడం పైనే చర్చించాం. వారిని కలిసిన కొన్నేళ్లకే, ప్రజలు నన్ను గుజరాత్ ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించారు.”

భారతీయుల్లో తమ దేశం పట్ల ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే స్వామి చిన్మయానంద లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. “ఈ దేశమే మన ఉనికికి పునాది. మన ఆధ్యాత్మిక పురోగతిని వ్యక్తిగత వికాసంతో అనుసంధానించాలని, దానిని దేశాభివృద్ధికి ఒక సాధనంగా మార్చుకోవాలని స్వామీజీ మనకు బోధించారు. భారతీయుల్లో దేశం పట్ల ఆత్మగౌరవాన్ని నింపడమే ఆయన లక్ష్యం. ఇదే ఉద్దేశంతో ఆయన ‘గీతా జ్ఞాన యజ్ఞాన్ని’ ప్రారంభించి, ఉపనిషత్తులు, వేదాంతం మన ఇతర శాస్త్రాల జ్ఞానాన్ని సామాన్య ప్రజల వరకు చేరవేశారు. ఆయన తీసుకున్న ఆ సంకల్పం ఫలితాలను ఇప్పుడు మనం చూడవచ్చు” అని ప్రధానమంత్రి మోదీ అన్నారు.

# దేశం ముందు వాస్తవాలు పెట్టండి

అరుణాచల్‌ప్రదేశ్‌లో చైనా సైన్యంతో కొనసాగుతున్న ఘర్షణలపై ప్రధాని మోదీ, కేంద్రం మౌనం వహించడంపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ముఖ్యంగా భారత విదేశాంగ విధానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. చైనాకు ఇప్పటికే చాలా క్లీన్ చిట్‌లు ఇచ్చేశారని, ఇకనైనా ప్రధానమంత్రి మోదీ దేశం ముందుకు వచ్చి అసలు వాస్తవాలు ఏంటో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని మోదీకి ప్రశ్నలు సంధించారు. అరుణాచల్‌లో చైనా సైన్యంతో ఘర్షణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ×ఢీూ-డైరెక్టర్ జనరల్ శతృజీత్ కపూర్ చేసిన వ్యాఖ్యలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

“చైనాకు ఇచ్చిన క్లీన్ చిట్‌లు చాలు. ప్రధాని మోదీ భారత్ ముందు వాస్తవాలు చెప్పాలి! మూడు ప్రశ్నలకు సమాధానాలు కావాలి: 1. జాతీయ భద్రత: అరుణాచల్ ప్రదేశ్‌లో ూుూతో ఘర్షణలు కొనసాగుతున్నాయని ×ఢీూ డీజీ ధ్రువీకరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. డోక్లాం, గల్వాన్ తర్వాత మరో తీవ్రమైన ఘర్షణ చోటుచేసుకుంటోందా? ఆగస్టులో టాక్సింగ్ సమీపంలో చైనా చొరబాట్లపై నివేదికలు వెలువడ్డాయి. అయినప్పటికీ, కేవలం 180 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నట్లు చెబుతున్న వాచా-దమాయ్‌లో కార్ప్స్ కమాండర్ స్థాయి చర్చలు జరిగి 47 రోజులు గడిచినా, ఘర్షణలు కొనసాగుతున్నాయి. భారతదేశ గస్తీ మార్గాలకు ఆటంకం కలిగిందా? అరుణాచల్ ప్రదేశ్ భారతదేశంలో విడదీయరాని భాగం. దేశాన్ని ఎందుకు చీకట్లో ఉంచుతున్నారు? 2. ఆర్థిక భద్రత: గల్వాన్‌లో 20 మంది భారత సైన్యపు వీరయోధుల త్యాగం తర్వాత, చైనా దిగుమతులు 102శాతం పెరిగాయి. అదే సమయంలో చైనాతో భారతదేశ వాణిజ్య లోటు



155శాతం పెరిగి 112.16 బిలియన్? డాలర్లకు చేరింది. భారత ఎగుమతులకు చైనా ఆటంకం కలిగిస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా అంగీకరిస్తున్నారు. అయినా, ప్రభుత్వం చైనా పెట్టుబడులపై ఆంక్షలను సడలిస్తూ, అర్హత కలిగిన చైనా అనుబంధ సంస్థలకు పీఎల్ఐ (ూూ×) ప్రయోజనాలను పరిశీలిస్తోంది. ‘మేక్ ఇన్ ఇండియా’ కాస్తా ‘ఇంపోర్ట్? ఫ్రమ్ చైనా’గా మారిందా? 3. దౌత్యపరమైన జవాబుదారీతనం: కనీసం 23 సార్లు మోదీ- జిన్?పింగ్ మధ్య సమావేశాలు, సంభాషణలు జరిగాయి. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబల్ 25 ప్రత్యేక ప్రతినిధుల పర్యటనలు చేశారు. 36 ఔవీజజ సమావేశాలు, వరుసగా ూజూ, దీ=×జూ శిఖరాగ్ర సమావేశాలు జరిగాయి. ఈ కార్యకలాపాలు ఎలాంటి స్పష్టమైన ఫలితాలను అందించాయి? మే 2020కి ముందు భారతదేశానికి ఉన్న గస్తీ హక్కులు పూర్తిగా పునరుద్ధరించారా? మన సాయుధ దళాలపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. కానీ జాతీయ భద్రతకు జవాబుదారీతనం అవసరం, అంతేగానీ దౌత్యపరమైన ఫోటో, ఆలింగన రాజకీయాలు కాదు! ప్రతిపక్షంపై దాడి చేయడానికి బదులుగా, ప్రధాని మోదీ పార్లమెంటు, దేశాన్ని విశ్వాసంలోకి తీసుకోవాలి.”

**కేంద్రం వైఖరితో దేశానికి ఏమి దక్కింది : ఖేడా**

అటు కేంద్రం భారతదేశ ప్రయోజనాలను చైనాకు అప్పగించిందని కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఆరోపించారు. బీజింగ్ పట్ల కేంద్రం అనుసరిస్తున్న వైఖరి వల్ల దేశానికి ఏమి దక్కిందని ప్రశ్నించారు. ఏప్రిల్ 2020కి ముందు భారత బలగాలు ప్రవేశించిన ప్రాంతాల్లో ఇప్పుడు గస్తీ నిర్వహించగలవా అని అడిగారు. దిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖేడా మాట్లాడారు. సరిహద్దు ఉద్రిక్తతలు, వాణిజ్య సంబంధాలు, వీసా ఆంక్షలు, భారతదేశంలోకి చైనా కార్మికుల ప్రవేశం వంటి అంశాలపై కేంద్రాన్ని ప్రశ్నించారు. “మనకు ఏమి దక్కింది? చైనా వ్యతిరేకత వల్ల మనకు ఎలాంటి హోదా లభించింది? ఏప్రిల్ 2020కి ముందు మనం గస్తీ కాసిన ప్రదేశాల్లో ఈ రోజు గస్తీ కాయగలమా? వీటన్నిటికీ బదులుగా మీరు ఏదైనా తీసుకోవాల్సింది కాదా? దేశంలోని ఎంఎస్‌ఎంఈలను నాశనం చేస్తారు. మీరు చైనాకు భయపడి, చైనా కోరుకున్నది ఏదైనా చేస్తారు. కేవలం చైనాకు భయపడటం వల్లే మీరు భారతదేశ ప్రయోజనాలను చైనాకు అప్పగిస్తూనే ఉన్నారు. మీరు తొలగించిన ప్రయాణ ఆంక్షలైనా, 99 బిలియన్ డాలర్ల నుంచి 112 బిలియన్ డాలర్లకు పెరిగిన వాణిజ్య లోటు అయినా, పరిమితం చేసిన వీసాలు అయినా, ఇక్కడికి వచ్చే చైనా కార్మికులకు, చైనా అధికారులకు మీరు అకస్మాత్తుగా మళ్లీ వీసాలను పెంచుతున్నారు. దీనివల్ల భారతదేశానికి ఏమి జరుగుతుంది? ఈ లొంగిపోవడం వల్ల మనం సాధించింది ఏమిటి?” అని ఖేడా ప్రశ్నించారు.

# భారత ఆర్మీకి స్వదేశీ ‘నాగాస్త్ర-2’ ఆత్మాహుతి డ్రోన్లు

భారత సైన్యం అమ్ముల పొదిలోకి మరో శక్తిమంతమైన స్వదేశీ అస్త్రం చేరింది. మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ సంస్థ పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ‘నాగాస్త్ర-2’ యాంటీ ట్యాంక్ లాయిటరింగ్ మ్యూనిషన్ వ్యవస్థను భారత ఆర్మీకి అప్పగించింది. గాల్లో చక్కర్లు కొడుతూ శత్రువుల కదలికలను పసిగట్టి, ఆత్మాహుతి దాడితో యుద్ధ ట్యాంకులను తునాతునకలు చేయడం ఈ డ్రోన్ ప్రత్యేకత. రక్షణ రంగంలో ఆత్మనిర్భర భారత్ లక్ష్యానికి ఊతమిస్తూ నాగ్‌పుర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ సంస్థ ‘నాగాస్త్ర-2’ వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇందులో పగలు, రాత్రి వేళల్లో నిఘా పెట్టగల అత్యాధునిక కెమెరాలను అమర్చారు. 4 కిలోల శక్తిమంతమైన ట్యాండమ్ షేప్డ్-ఛార్జ్ వార్‌హెడ్ కలిగిన ఈ ఆత్మాహుతి డ్రోన్ 650 మిల్లీమీటర్ల మందపాటి ఉక్కు కవచం కలిగిన శత్రు యుద్ధ ట్యాంకులను సైతం సులభంగా చీల్చివేయగలదు.

ఈ నాగాస్త్ర-2 డ్రోన్ ఏకధాటిగా 60 నిమిషాల పాటు గాల్లో ఎగురుతూ లక్ష్యాలను వేటాడగలదు. ఒకవేళ దాడిని విరమించుకుంటే 25 కిలోమీటర్ల పరిధిలో దీన్ని తిరిగి సురక్షితంగా వెనక్కి రప్పించి మళ్లీ వాడుకోవచ్చు. ఇక ‘ఫైర్ అండ్ ఫర్‌గెట్’ విధానంలో అయితే 50 కిలోమీటర్ల దూరంలోని శత్రు స్థావరాలను ఇది కచ్చితత్వంతో ఛేదించగలదు.

**జీపీఎస్ జామింగ్, స్పూఫింగ్‌లను తట్టుకునే జుజజవీ టెక్నాలజీ**

ఆధునిక యుద్ధరంగంలో శత్రు దేశాలు ప్రయోగించే ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సవాళ్లను తిప్పికొట్టేలా నాగాస్త్ర-2లో ‘ఎలక్ట్రానిక్ కౌంటర్-కౌంటర్ మెజర్స్ సాంకేతికతను జోడించారు. శత్రు సైన్యం కమ్యూనికేషన్ జామింగ్, జీపీఎస్



జామింగ్ లేదా దారి మళ్లించడం వంటి ప్రయోగాలు చేసినా వాటిని తట్టుకుని నిర్దేశిత లక్ష్యాలను నాశనం చేసేలా దీన్ని తీర్చిదిద్దినట్లు సోలార్ డిఫెన్స్ సంస్థ వెల్లడించింది. సరిహద్దుల్లో శత్రువుల సాయుధ వాహనాలు, ట్యాంకులను ఎదుర్కోవడంలో నాగాస్త్ర-2 భారత సైన్యానికి కీలక అస్త్రంగా మారనుంది. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ ప్రకారం, నాగాస్త్ర 2 ఆగస్టులో మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో సాంకేతిక పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసింది.

ఇదిలా ఉండగా, కొద్ది రోజుల క్రితమే భారత సైన్యానికి 450 నాగాస్త్ర 1= లోయిటరింగ్ మందుగుండు సామగ్రిని అందించింది సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ ఈ వ్యవస్థకు సంబంధించి ఇది తమ అతిపెద్ద సింగిల్-బ్యాచ్ సరఫరా అని ఆ సంస్థ పేర్కొంది. సాంకేతిక పరీక్షల అనంతరం అత్యవసర సేకరణ కింద సైన్యం ఈ ఆర్డర్‌ను ఇచ్చిందని కంపెనీ తెలిపింది. ఈ పరీక్షల్లో నాలుగు కంపెనీలు పాల్గొన్నాయని, అయితే అవసరమైన అన్ని పారామితులను ప్రదర్శించిన ఏకైక కంపెనీ తమదేనని ూణూూ పేర్కొంది. స్వల్ప-శ్రేణి కార్యకలాపాల కోసం సైన్యం నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి నాగాస్త్ర 1= వేరియంట్‌ను రూపొందించారు. లక్ష్యాన్ని ఛేదించే కచ్చితత్వాన్ని అంచనా వేయడంతో సహా, పలు ప్రత్యక్ష పరీక్షల ద్వారా ఈ వ్యవస్థ పనితీరును మూల్యాంకనం చేశామని ూణూూ పేర్కొంది. ఈ సిస్టమ్‌లను లద్దాఖ్, ఉత్తర్?ప్రదేశ్‌లోని ఝాన్సీ సమీపంలోని బబినాతో సహా వివిధ ప్రదేశాల్లో పరీక్షించారని పేర్కొంది. ప్రస్తుత యుద్ధ సమయంలో స్వదేశీంగా అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ సైన్యానికి తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారమని కంపెనీ అభివర్ణించింది. ఖచ్చితత్వం లేదా నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఈ వ్యవస్థ ఈ సామర్థ్యాన్ని అందిస్తుందని చెప్పింది. అంతకుముందు 2025లో భారత సైన్యం సుమారు 450 నాగాస్త్ర-1= లోయిటరింగ్ మ్యూనిషన్లను కొనుగోలు చేయడానికి సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్‌కు ఆర్డర్ ఇచ్చింది.

## భారత్ లక్ష్యంగా చేసుకున్నది కాదు



అమెరికా వర్క్ వీసా నిబంధనల్లో ఇటీవలి తీసుకువచ్చిన మార్పులపై ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొత్త నిబంధనలు భారత్? వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం కాదని తెలిపారు. అమెరికా జాతీయ ప్రయోజనాలకు, ముఖ్యంగా కార్మికులకు ప్రాధాన్యం ఇస్తోందని రూబియో స్పష్టం చేశారు. భారత్‌లో పర్యటించిన ఆయన జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ నిబంధనలపై భారతదేశంలో నెలకొన్న ఆందోళనలను తగ్గించే విధంగా మాట్లాడారు. “ఇది భారతదేశాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయం కాదు. ఇది కేవలం భారతదేశంపై లక్ష్యంగా చేసుకున్నది కాదు. అమెరికాకు వచ్చి పనిచేయాలనుకునే భారతీయులపై, అలాగే మా వ్యాపార సంస్థలు నెలకొల్పాలని చూస్తున్న వారిపై ఇది ప్రభావం చూపుతుంది. కానీ ఇది భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకున్నది కాదు, ఇది ప్రపంచవ్యాప్తమైనది. అమెరికాలో వలస విధానం లోపభూయిష్టంగా ఉంది. మా వ్యాపార సంబంధిత వలస కార్యక్రమాలు చాలా సందర్భాల్లో విపరీతమైన మోసాలకు, దుర్వినియోగానికి గురయ్యాయి. వాటిని అర్థరహితంగా దుర్వినియోగం చేశారు. కాబట్టి ఈ విషయాలను పరిష్కరించాలి. అందుకే మేము వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నాం. కానీ అవి భారతదేశాన్ని ఉద్దేశించినవి కావు. అవి ప్రపంచంలోని ఒక్క దేశానికే పరిమితం కాకుండా ప్రతి దేశానికైనా వర్తిస్తాయి.” ఈ చర్యలన్నీ కేవలం అమెరికన్ కార్మికులను రక్షించడం, వారి ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడానికే ఉద్దేశించినవని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. “భారత ప్రభుత్వం ఎల్లప్పుడూ భారత ప్రజలకు, ఆ దేశ జాతీయ ప్రయోజనాలకు మొదటి ప్రాధాన్యం ఇస్తుందని నేను ఆశిస్తున్నాను. అలాగే అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలోని యునైటెడ్ స్టేట్స్ మన ప్రజలకు, మన కార్మికులకు, మన దేశానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వబోతోందని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుంటారని కూడా నేను ఆశిస్తున్నాను.” అని రూబియో తెలిపారు. అంతకుముందు ఎనిమిది ప్రపంచ టెక్ దిగ్గజ సంస్థలకు శాశ్వత కార్మిక సర్టిఫికేషన్‌ను సస్పెండ్ చేస్తూ అమెరికా భారీ షాక్ ఇచ్చింది. ఇందులో మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, టాటా, విప్రో, క్యాప్‌జెమినీ, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్, అడోబ్ సంస్థలు ఉన్నాయి. అదే సమయంలో అమెరికా టెక్ దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్, అడోబ్‌లను కూడా ఈ కార్యక్రమం నుంచి సస్పెండ్ చేసింది. దీంతో ఆయా సంస్థల తరఫున హెచ్-1బీ వీసాపై అమెరికా వచ్చే ఉద్యోగులు గ్రీన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవడం కుదరదు. హెచ్-1బీ వీసా కార్యక్రమం దుర్వినియోగం నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వెల్లడించారు. ఈ కంపెనీలకు సంబంధించి కొత్త వాటితో పాటు, పెండింగ్‌లో ఉన్న లేబర్ సర్టిఫికేషన్‌లను ఇకపై పరిశీలించమని కార్మికశాఖ మంత్రి కీత్ సాండర్లింగ్ ఆదేశించారు. 2009 నుంచి ఈ కంపెనీలు భారీగా శాశ్వత లేబర్ సర్టిఫికేషన్‌లను పొందాయని, అమెరికాకు చెందాల్సిన లక్షలాది ఉద్యోగాలను లాక్కున్నాయని ఆరోపించారు. ఇదిలా ఉండగా, ముడి చమురు దిగుమతులపైనా మార్కో రూబియో స్పందించారు. వివిధ దేశాల నుంచి దిగుమతులు చేసుకోవాలన్న భారతదేశ నిర్ణయం, అమెరికా ఒత్తిడి వల్ల తీసుకోలేదన్నారు. ఇది కేవలం దాని స్వంత ప్రయోజనాల కోసమే తీసుకున్నదని స్పష్టం చేశారు. ఒకే సరఫరాదారుపై ఎక్కువగా ఆధారపడటం వల్ల దేశాలు అంతరాయాలకు గురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. “భారత్? తన ఇంధన సరఫరా వ్యవస్థను వైవిధ్యంగా మార్చడంలో పురోగతి సాధించింది. అది బెదిరింపుల వల్లనో లేదా అలాంటి ఇతర కారణాల వల్లనో చేయలేదు” అని రూబియో అన్నారు.

## లైసెన్స్‌కు కొత్త రూల్స్



దేశంలో డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియను మరింత పటిష్టం చేసేందుకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కీలక ప్రతిపాదనలు చేసింది. ‘సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్’ సవరణల ముసాయిదా ద్వారా పలు విప్లవాత్మక మార్పులను తీసుకురానుంది. ఈ ముసాయిదాపై రాబోయే 30 రోజుల్లోగా ప్రజలు, భాగస్వామ్య పక్షాలు తమ అభ్యంతరాలు, సూచనలను తెలియజేయవచ్చని నోటిఫికేషన్‌లో పేర్కొంది. అవేంటంటే?

**భారతీయులకు, విదేశీయులకు వేర్వేరు రంగుల్లో లైసెన్స్**

ముఖ్యంగా భారతీయులు, విదేశీయులకు జారీ చేసే లేదా రెన్యూవల్ డ్రైవింగ్ లైసెన్సుల కోసం వేర్వేరు రంగుల పథకాలను ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. విదేశీయులను సులభంగా గుర్తించేందుకు వీలుగా ఈ ప్రత్యేక రంగుల విధానాన్ని ప్రతిపాదించింది. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్సకు వీలుగా డ్రైవింగ్ లైసెన్సులపై వారి రక్త వర్గం, మొబైల్ నంబర్, అత్యవసర సంప్రదింపు నంబర్లను తప్పనిసరిగా పొందుపరచాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర మోటారు వాహనాల నిబంధనలకు చేసిన ముసాయిదా సవరణల్లో రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ (వీశీ=ుఎ) ప్రతిపాదించింది.

**వయసు రుజువుకు నోటరీ అఫిడవిట్లు రద్దు**

అలాగే వయస్సు, చిరునామా రుజువుగా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ లేదా నోటరీ ముందు ప్రమాణం చేసిన అఫిడవిట్లను రద్దు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. దరఖాస్తుదారులు గుర్తింపు, వయస్సు, నివాస రుజువుగా ఉపయోగించే పత్రాలను కూడా ముసాయిదా నిబంధనలు నిర్దేశించాయి. ఈ జాబితాలో ఆధార్, పాస్‌పోర్ట్, ఓటర్ గుర్తింపు కార్డు, ఇ-రేషన్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, ఇతర పత్రాలతో పాటు ఉన్నాయి. దీంతో పాటు లైఫ్ ఇన్సూరెన్స్ (ఎల్ఐసీ) పాలసీ పత్రాలను అధికారికంగా అంగీకరించనున్నారు. దీనివల్ల నకిలీ పత్రాల దుర్వినియోగాన్ని అరికట్టవచ్చని తెలిపింది. “లైసెన్సింగ్ అథారిటీ ద్వారా జారీ లేదా రెన్యూవల్? చేసిన ప్రతి డ్రైవింగ్ లైసెన్స్ లామినేటెడ్ లేదా పాలీవినైల్ క్లోరైడ్ (ూఎజ) కార్డు రూపంలో ఉండాలి. ఆ ఫారంలో భారతీయులు, విదేశీయులకు జారీ లేదా రెన్యూవల్? చేసిన డ్రైవింగ్ లైసెన్సుల కోసం వరుసగా వేర్వేరు ఫార్మాట్‌లు ఉండాలి.” అని ముసాయిదా నోటిఫికేషన్ పేర్కొంది. ఈ కొత్త నిబంధనల ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియలో జవాబుదారీతనం పెరగడంతో పాటు, రోడ్డు భద్రత మరింత మెరుగవుతుందని రవాణా శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

**డ్రైవింగ్ టెస్ట్ పాస్ మార్కులు 75 శాతానికి పెంపు**

డ్రైవింగ్ లైసెన్స్ పొందే వారి సామర్థ్యాన్ని మరింత కఠినంగా పరీక్షించేందుకు రవాణా శాఖ సిద్ధమైంది. దీనికోసం ఆన్‌లైన్ సేఫ్-డ్రైవింగ్ ట్యుటోరియల్ అసెస్‌మెంట్‌లో పాస్ మార్కుల అర్హతను ప్రస్తుతమున్న 60 శాతం నుంచి ఏకంగా 75 శాతానికి పెంచాలని ప్రతిపాదించింది. అంతేకాకుండా, ఈ సేఫ్-డ్రైవింగ్ ట్యుటోరియల్ కనీసం 30 నిమిషాల పాటు కొనసాగాలని వీశీ=ుఎ పేర్కొంది. డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనలకు ప్రతిపాదిత మార్పులు మదింపు అవసరాలను కఠినతరం చేసే లక్ష్యంతో ఉన్నాయని ఒక సీనియర్ అధికారి తెలిపారు.

**15 రోజుల్లోగా వివరాల మార్పు**

కొత్త ప్రతిపాదనల ప్రకారం, లైసెన్సింగ్ అధికారులు పేరు, చిరునామాతో సహా డ్రైవింగ్ లైసెన్స్ వివరాలను మార్చడానికి చేసిన దరఖాస్తులను రవాణా శాఖ అధికారులు 15 రోజుల్లోగా ఆ అభ్యర్థనను ఆమోదించడం లేదా తిరస్కరించాల్సి ఉంటుంది. ఒకవేళ తిరస్కరిస్తే దానికి గల కారణాలను కచ్చితంగా తెలపాలి. అంతేకాకుండా, దరఖాస్తుదారుడి పేరు, చిరునామాతో సహా వ్యక్తిగత వివరాల మార్పు కోసం రుసుములను తొలగించాలని కూడా ప్రతిపాదించింది. అలాగే, ఆధార్ అథెంటికేషన్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందే కొన్ని రకాల డ్రైవింగ్ లైసెన్స్ సేవలకు ఫీజు మినహాయింపు (ఉచితం) ఇవ్వనున్నారు.

# ఆఖరి రోజు నామినేషన్ల పర్వం



స్వల్ప ఘర్షణలు మినహా పరిషత్ పోరుకు ఆఖరి రోజు నామినేషన్ల ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. కొన్నిచోట్ల టీడీపీ, వైఎస్సార్సీపీ నేతలు గొడవకు దిగగా పోలీసులు వెంటనే చెదరగొట్టారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో నామినేషన్ల గడువు పొడిగించిన చోట, పోలీసుల భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామపత్రాలు సమర్పించారు. మరికొన్నిచోట్ల పోలీసులు కొందరు వైఎస్సార్సీపీ నేతలను ముందస్తు గృహనిర్బంధం చేశారు.

తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం కురవపల్లిలో దుండగులు రెచ్చిపోయారు. సింగిల్ విండో ఛైర్మన్, టీడీపీ నేత ముట్టం ప్రభాకర్ కారుకు నిప్పుబెట్టారు. సీసీ కెమెరాలను పక్కకు తిప్పి కారును తగులబెట్టినట్లు తెలుస్తోంది. భయభ్రాంతులకు గురిచేసేందుకే ఈ దారుణానికి ఒడిగట్టారని ప్రభాకర్ ఆరోపించారు. చంద్రగిరి మండలంలో భారీ బందోబస్తు మధ్య నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పుంగనూరులో రెండు రోజుల పాటు జరిగిన ఘర్షణలు, దాడుల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఘర్షణలు లేకుండా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. పుంగనూరు ఎంపీటీసి నామినేషన్ల సందర్భంగా చెలరేగిన ఘర్షణలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. టీడీపీ నేత నారాయణస్వామి ఫిర్యాదు మేరకు చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్పతో పాటు 177 మందిపై పుంగనూరు పీఎస్‌లో కేసు నమోదు చేశారు. దాడులకు పాల్పడిన 15 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శ్రీకాళహస్తిలోనూ ప్రత్యేక భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులతో నామినేషన్లు వేయించారు. ఎస్పీ, కలెక్టర్ పరిస్థితిని పరిశీలించారు.

### వైఎస్సార్సీపీ నేతలను వాహనాల్లో

పల్నాడు జిల్లా నరసరావుపేటలో వైఎస్సార్సీపీ నేతలను వాహనాల్లో తీసుకొచ్చి పోలీసులు నామినేషన్లు వేయిస్తూ టీడీపీ నేతలను మాత్రం నామినేషన్లు వేయకుండానే బయటికి నెట్టేశారంటూ ఆర్డీవో కార్యాలయం వద్ద ఆ పార్టీ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. వైఎస్సార్సీపీ నేతలను ప్రత్యేకంగా చూస్తూ తమను బయటికి పంపించడమేంటని ప్రశ్నించారు. దీంతో అడిషనల్ ఎస్పీ హనుమంతరావు టీడీపీ నేతలకు నచ్చజెప్పి పంపించారు. అలాగే వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు.

బుధవారం నామినేషన్ల సందర్భంగా కార్యకర్తలతో కలిసి గోపిరెడ్డి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి అనుమతి లేదని అడ్డుకున్న పోలీసులపై దాడికి దిగడంతో ఎస్సైకి గాయాలయ్యాయి. ఈ క్రమంలో గురువారం పోలీసులే వైఎస్సార్సీపీ అభ్యర్థులను తీసుకెళ్లి నామినేషన్లు వేయించారు. అయితే అవి ఫేక్ అని తన ఆధ్వర్యంలో వేయించాలంటూ దీక్షకు కూర్చున్నారు. మాజీ మంత్రి విడదల రజినిని చిలకలూరిపేటలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఇంటి నుంచి రజిని బయటకు రాకుండా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్సీపీ అభ్యర్థులతో మాట్లాడాలంటూ మాజీ మంత్రి ఇంటి నుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేయగా స్థానిక మహిళా ఎస్సై అడ్డుకున్నారు. ఈ క్రమంలో కిందపడిన రజిని పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

### నామపత్రాలు చించేసిన టీడీపీ నేతలు

నెల్లూరు జిల్లా మర్రిపాడు ఎంపీటీసి స్థానానికి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వచ్చిన షేక్ ఖాన్సను టీడీపీ నేతలు అడ్డుకున్నారు. నామపత్రాలు అందజేస్తున్న సమయంలో పత్రాలను చించేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తగా పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. అనంతపురం జిల్లా పెద్దవడుగూరులో ఎంపీటీసి నామినేషన్ల వేళ టీడీపీ, వైఎస్సార్సీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. నామినేషన్ దాఖలు చేసేందుకు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన వైసీపీ అభ్యర్థులను టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసు భద్రత మధ్య మరోసారి నామినేషన్ వేసేందుకు వైఎస్సార్సీపీ వర్గీయులు రాగా ఇరు వర్గాల మధ్య రాళ్ల దాడి జరిగింది. పోలీసులు లాఠీఛార్జి చేసి అదుపు చేశారు. సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు నుంచి కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్ నామినేషన్ వేశారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో తమ అభ్యర్థులను నామినేషన్ వేసేందుకు వెళ్లనీయట్లేదంటూ వైఎస్సార్సీపీ శ్రేణులు రహదారిపై ఆందోళన చేపట్టాయి. గుంపులుగా కాకుండా ఒక్కొక్కరుగా వస్తే నామినేషన్లు వేయిస్తామని పోలీసులు చెప్పారు. ఆ తర్వాత లైన్‌లో నిలబడ్డారు. అయితే క్యూ ఎంతకూ కదలేట్లేదంటూ వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండానే వెళ్లిపోయారు.

### ఎంపీ అవినాష్ రెడ్డి నివాసానికి నోటీసులు

కడప కార్పొరేషన్, రాజంపేట మున్సిపాలిటీలో ప్రత్యేక నామినేషన్ల కేంద్రాన్ని ఏర్పాటు చేసి బందోబస్తు మధ్య అభ్యర్థుల్ని తీసుకెళ్లి పోలీసులు నామినేషన్లు వేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో మైదుకూరు మున్సిపాలిటీకి నామినేషన్ల దాఖలుకు సమయం ఇవ్వడంతో వైఎస్సార్సీపీ వాళ్లు నామినేషన్లు దాఖలు చేశారు. రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో తీసుకొచ్చి పోలీసులు నామినేషన్లు వేయించారు. ప్రొద్దుటూరులో బందోబస్తు మధ్య ఆటోల్లో వచ్చి వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి నివాసానికి నోటీసులు అంటించిన పోలీసులు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించవద్దని స్పష్టం చేశారు. జమ్మలమడుగు నియోజకవర్గం వద్దిరాల ఎంపీటీసి అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి అభ్యర్థితోపాటు వెళ్లిన వారి కారుపై గుర్తుతెలియని వాళ్లు కర్రలతో దాడి చేశారు. దాడిలో కారు ధ్వంసమైంది.

కడప జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నామినేషన్ల కార్యక్రమాన్ని కవర్ చేస్తున్న ఈనాడు-ఈటీవీ ప్రతినిధి సుందర్ రావుపై దుండగుల దాడి చేశారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన ఓ అభ్యర్థి నుంచి కొంతమంది దుండగులు దాడి చేసి పత్రాలు లాక్కున్నారు. దృశ్యాలను కవర్ చేస్తున్న సుందర్ రావును చొక్కా పట్టుకుని లాక్కెళ్లి దాడి చేశారు. సెల్ ఫోన్ లాక్కుని ఫోటోలు, వీడియోలు తొలగించారు. విషయం తెలుసుకున్న విలేకర్లు జెడ్పీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సుందర్ రావుపై దాడిని ఖండించిన టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, కృష్ణచైతన్య రెడ్డి ఈటీవీ ప్రతినిధికి క్షమాపణ చెప్పారు.

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్సీపీ నేత జోగి రమేష్‌ను పోలీసులు గృహనిర్బంధం చేశారు. మిగతా జిల్లాల్లోనూ పెద్దఎత్తున అభ్యర్థులు నామపత్రాలు సమర్పించారు. చివరి రోజు కావడంతో పెద్దఎత్తున కార్యాలయాలకు వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు.

# ఏపీలో ముగిసిన 'పరిషత్' ఎన్నికల నామినేషన్ల ఘట్టం

రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. 659 జడ్పీటీసీ స్థానాలు, 9,829 ఎంపీటీసీ స్థానాల్లో నామినేషన్ల దాఖలుకు ఇవాళ సాయంత్రం 5 గంటలకు గడువు ముగిసింది. దీంతో ఈనెల 25న ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల పరిశీలన, తుది జాబితా ప్రకటన ఉంటుంది.

రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. నేడు చివరిరోజు ప్రధాన పార్టీల అభ్యర్థులు కోలాహలంగా నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఘట్టం చివరిరోజున పోలీసులు కేంద్రాల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల చివరి రోజు బాపట్ల జిల్లా చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో సందడి వాతావరణం నెలకొంది. చీరాలలో టీడీపీ, వైఎస్సార్సీపీ అభ్యర్థులు ర్యాలీగా వచ్చి ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు వేశారు. నెల్లూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు మద్దతుగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి నామినేషన్ కేంద్రం వద్దకు వచారు.

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు డివిజన్ పరిధిలో 7 మండలాల్లో ఎంపీటీసీ నామినేషన్లు పర్వం ప్రశాంతంగా సాగింది. కౌతాళంలో నామినేషన్ల దాఖలు కేంద్రాల వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు మండలం నుంచి కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా పరిటాల శ్రీరామ్ నామినేషన్ దాఖలు చేశారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు శ్రీరామ్?తో కలిసి నామినేషన్?కు వెళ్లారు.

పోలీస్ రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో : సుప్రీంకోర్టు ఆదేశాలతో పురపాలక సంఘ ఎన్నికల నామినేషన్ దాఖలు సమయం పొడిగించడంతో కడప జిల్లా మైదుకూరులో వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. పోలీస్ రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో నామినేషన్ కేంద్రం వద్దకు వచ్చి నామపత్రాలు సమర్పించారు. కడప జిల్లా వేంపల్లిలో నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్తున్న వైఎస్సార్సీపీ శ్రేణులను విడాలమిట్ట కాలేజీ రోడ్డు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్సీపీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో నామినేషన్ వేసేందుకు వెళ్లనీయడం లేదంటూ పెద్ద సంఖ్యలో వైఎస్సార్సీపీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. రహదారిపై బైటాయించారు. నామినేషన్ కేంద్రం వద్ద గుంపులు గుంపులుగా వెళ్లడం నిషేధమని అభ్యర్థి తనతో పాటు మరో ఇద్దరినీ అనుమతిస్తామని పోలీసులు సర్దిచెప్పారు. నామపత్రాలు సమర్పించే అభ్యర్థులను క్యూ లైన్ ద్వారా ఒక్కొక్కరిని లోపలికి పంపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ముంచంగిపుట్లు మండలంలో నామినేషన్లు కోలాహలంగా సాగింది. అనకాపల్లి జిల్లా రోలుగుంట, రావికమతం, మాకవరపాలెం, గొలుగొండ ప్రాంతాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు.

### రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు

అంతకుముందు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. నామినేషన్లు వేసేందుకు ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఫిర్యాదులు వస్తే వెంటనే వారిని కాంటాక్ట్ చేసి నామినేషన్ వేసేందుకు అవసరమైన రక్షణ కల్పించాలని రిటర్నింగ్ అధికారులను, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఈ మేరకు జిల్లా ఎస్పీలు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఎస్పీలు, ఆర్వోలు గడువులోగా నామినేషన్లు వేయించేలా చూడాలని ఆదేశించింది. ఆయా జిల్లాల ఎస్పీలు, పోలీసులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేసింది.

# కూటమిలో సీట్ల సర్దు'పాట్లు'

-మొదటిపేజీ తరువాయి

ముగిసిన వేళ, కూటమి పార్టీల మధ్య సమన్వయమే కీలకంగా మారింది. సీఎం నివాసంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమై దాదాపు 40 నిమిషాల పాటు చర్చించుకున్నారు. ఎన్నికల తాజా పరిణామాలు, గ్రామీణ స్థానిక సంస్థల్లో సీట్ల పంపకాలపై ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే మూడు పార్టీలకు చెందిన ఆశావహులు తమకు అవకాశం ఉన్న స్థానాల్లో నామినేషన్లు దాఖలు చేయడంతో అభ్యర్థుల ఎంపిక, సీట్ల సర్దుబాటు వ్యవహారం అధినేతలకు సవాలుగా మారింది.

ఇప్పటికే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి సీట్ల పంపకాల ఫార్ములా అమలైంది. మొత్తం 123 స్థానాల్లో జనసేనకు 24, బీజేపీకి 9 స్థానాలు కేటాయించారు. ఈ లెక్కన జనసేనకు దాదాపు 20 శాతం, బీజేపీకి 7 శాతం మేర వాటా దక్కింది. మరి ఇదే ఫార్ములాను ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ కొనసాగిస్తారా? లేక గ్రామీణ ప్రాంతాల్లో పార్టీల బలం, స్థానిక రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా సీట్ల కేటాయింపుల్లో మార్పులు చేస్తారా? అన్నది చర్చనీయాంశంగా మారింది.



### రాజకీయ వర్గాల్లో ప్రచారం

గ్రామీణ స్థానిక ఎన్నికల్లో 30 శాతం సీట్లు కేటాయించాలని పవన్ కల్యాణ్ కోరినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. స్థానికంగా పార్టీల బలాబలాలను బట్టి సర్దుబాటు చేసుకుందామని చంద్రబాబు బదులిచ్చినట్లు సమాచారం. పవన్‌తో సమావేశం అనంతరం చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తోనూ విడిగా భేటీ అయ్యారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులకు కేటాయించాల్సిన సీట్లపై ఇరువురూ చర్చించినట్లు తెలుస్తోంది. దీంతో మూడు పార్టీల మధ్య సీట్ల పంపకాలపై ఏకాభిప్రాయం సాధించేందుకు అగ్రనాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. సీట్ల సర్దుబాటులో అసంతృప్తులు, రెబల్ అభ్యర్థుల బెడదే ఇప్పుడు ప్రధాన సవాలుగా కనిపిస్తోంది. నామినేషన్లు దాఖలు చేసిన ఆశావహుల్లో ఎవరికి అవకాశం కల్పించాలి? సీటు దక్కని నేతలను ఎలా బుజ్జగించాలి? అన్నది పార్టీల ముందున్న ప్రశ్న. నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా అసంతృప్తులను సముదాయించి, రెబల్స్ పోటీని తగ్గించగలిగితేనే క్షేత్రస్థాయిలో కూటమి ఐక్యతను నిలబెట్టుకునే అవకాశం ఉంటుంది. పార్టీ శ్రేణుల ఆకాంక్షలు, స్థానిక రాజకీయ సమీకరణాలు, మిత్రపక్షాల ప్రయోజనాల మధ్య సమతుల్యత సాధించడంపైనే సీట్ల పంపకాల ఫలితం ఆధారపడి ఉంది. అధినేతల చర్చలు సర్దుబాటుకు మార్గం సుగమం చేస్తాయా? ఇంకా కొన్ని స్థానాలపై సంప్రదింపులు కొనసాగుతాయా? అన్నది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠగా మారింది.


### ఆఖరి రోజు నామినేషన్ల పర్వం

స్వల్ప ఘర్షణలు మినహా పరిషత్ పోరుకు ఆఖరి రోజు నామినేషన్ల ఘట్టం ప్రశాంతంగా ముగిసింది. కొన్నిచోట్ల టీడీపీ, వైఎస్సార్సీపీ నేతలు గొడవకు దిగగా పోలీసులు వెంటనే చెదరగొట్టారు. అలాగే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో నామినేషన్ల గడువు పొడిగించిన చోట, పోలీసుల భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామపత్రాలు సమర్పించారు. మరికొన్నిచోట్ల పోలీసులు కొందరు వైఎస్సార్సీపీ నేతలను ముందస్తు గృహనిర్బంధం చేశారు. తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం కురవపల్లిలో దుండగులు రెచ్చిపోయారు. సింగిల్ విండో ఛైర్మన్, టీడీపీ నేత ముట్టం ప్రభాకర్ కారుకు నిప్పుబెట్టారు. సీసీ కెమెరాలను పక్కకు తిప్పి కారును తగులబెట్టినట్లు తెలుస్తోంది. భయభ్రాంతులకు గురిచేసేందుకే ఈ దారుణానికి ఒడిగట్టారని ప్రభాకర్ ఆరోపించారు. చంద్రగిరి మండలంలో భారీ బందోబస్తు మధ్య నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పుంగనూరులో రెండు రోజుల పాటు జరిగిన ఘర్షణలు, దాడుల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఘర్షణలు లేకుండా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. పుంగనూరు ఎంపీటీసి నామినేషన్ల సందర్భంగా చెలరేగిన ఘర్షణలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. టీడీపీ నేత నారాయణస్వామి ఫిర్యాదు మేరకు చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్పతో పాటు 177 మందిపై పుంగనూరు పీఎస్‌లో కేసు నమోదు చేశారు. దాడులకు పాల్పడిన 15 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శ్రీకాళహస్తిలోనూ ప్రత్యేక భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులతో నామినేషన్లు వేయించారు. ఎస్పీ, కలెక్టర్ పరిస్థితిని పరిశీలించారు.

వైఎస్సార్సీపీ నేతలను వాహనాల్లో : పల్నాడు జిల్లా నరసరావుపేటలో వైఎస్సార్సీపీ నేతలను వాహనాల్లో తీసుకొచ్చి పోలీసులు నామినేషన్లు వేయిస్తూ టీడీపీ నేతలను మాత్రం నామినేషన్లు వేయకుండానే బయటికి నెట్టేశారంటూ ఆర్డీవో కార్యాలయం వద్ద ఆ పార్టీ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. వైఎస్సార్సీపీ నేతలను ప్రత్యేకంగా చూస్తూ తమను బయటికి పంపించడమేంటని ప్రశ్నించారు. దీంతో అడిషనల్ ఎస్పీ హనుమంతరావు టీడీపీ నేతలకు నచ్చజెప్పి పంపించారు. అలాగే వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు.

బుధవారం నామినేషన్ల సందర్భంగా కార్యకర్తలతో కలిసి గోపిరెడ్డి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి అనుమతి లేదని అడ్డుకున్న పోలీసులపై దాడికి దిగడంతో ఎస్సైకి గాయాలయ్యాయి. ఈ క్రమంలో గురువారం పోలీసులే వైఎస్సార్సీపీ అభ్యర్థులను తీసుకెళ్లి నామినేషన్లు వేయించారు. అయితే అవి ఫేక్ అని తన ఆధ్వర్యంలో వేయించాలంటూ దీక్షకు కూర్చున్నారు. మాజీ మంత్రి విడదల రజినిని చిలకలూరిపేటలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఇంటి నుంచి రజిని బయటకు రాకుండా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్సీపీ అభ్యర్థులతో మాట్లాడాలంటూ మాజీ మంత్రి ఇంటి నుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేయగా స్థానిక మహిళా ఎస్సై అడ్డుకున్నారు. ఈ క్రమంలో కిందపడిన రజిని పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

#### నామపత్రాలు చించేసిన టీడీపీ నేతలు

నెల్లూరు జిల్లా మర్రిపాడు ఎంపీటీసి స్థానానికి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు వచ్చిన షేక్ ఖాన్సను టీడీపీ నేతలు అడ్డుకున్నారు. నామపత్రాలు అందజేస్తున్న సమయంలో పత్రాలను చించేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తగా పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. అనంతపురం జిల్లా పెద్దవడుగూరులో ఎంపీటీసి నామినేషన్ల వేళ టీడీపీ, వైఎస్సార్సీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. నామినేషన్ దాఖలు చేసేందుకు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన వైసీపీ అభ్యర్థులను టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసు భద్రత మధ్య మరోసారి నామినేషన్ వేసేందుకు వైఎస్సార్సీపీ వర్గీయులు రాగా ఇరు వర్గాల మధ్య రాళ్ల దాడి జరిగింది. పోలీసులు లాఠీఛార్జి చేసి అదుపు చేశారు. సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు నుంచి కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా టీడీపీ యువనేత పరిటాల శ్రీరామ్ నామినేషన్ వేశారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో తమ అభ్యర్థులను నామినేషన్ వేసేందుకు వెళ్లనీయట్లేదంటూ వైఎస్సార్సీపీ శ్రేణులు రహదారిపై ఆందోళన చేపట్టాయి. గుంపులుగా కాకుండా ఒక్కొక్కరుగా వస్తే నామినేషన్లు వేయిస్తామని పోలీసులు చెప్పారు. ఆ తర్వాత లైన్‌లో నిలబడ్డారు. అయితే క్యూ ఎంతకూ కదలేట్లేదంటూ వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండానే వెళ్లిపోయారు.

#### ఎంపీ అవినాష్ రెడ్డి నివాసానికి నోటీసులు

కడప కార్పొరేషన్, రాజంపేట మున్సిపాలిటీలో ప్రత్యేక నామినేషన్ల కేంద్రాన్ని ఏర్పాటు చేసి బందోబస్తు మధ్య అభ్యర్థుల్ని తీసుకెళ్లి పోలీసులు నామినేషన్లు వేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో మైదుకూరు మున్సిపాలిటీకి నామినేషన్ల దాఖలుకు సమయం ఇవ్వడంతో వైఎస్సార్సీపీ వాళ్లు నామినేషన్లు దాఖలు చేశారు. రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో తీసుకొచ్చి పోలీసులు నామినేషన్లు వేయించారు. ప్రొద్దుటూరులో బందోబస్తు మధ్య ఆటోల్లో వచ్చి వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి నివాసానికి నోటీసులు అంటించిన పోలీసులు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించవద్దని స్పష్టం చేశారు. జమ్మలమడుగు నియోజకవర్గం వద్దిరాల ఎంపీటీసి అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి అభ్యర్థితోపాటు వెళ్లిన వారి కారుపై గుర్తుతెలియని వాళ్లు కర్రలతో దాడి చేశారు. దాడిలో కారు ధ్వంసమైంది.

కడప జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నామినేషన్ల కార్యక్రమాన్ని కవర్ చేస్తున్న ఈనాడు-ఈటీవీ ప్రతినిధి సుందర్ రావుపై దుండగుల దాడి చేశారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన ఓ అభ్యర్థి నుంచి కొంతమంది దుండగులు దాడి చేసి పత్రాలు లాక్కున్నారు. దృశ్యాలను కవర్ చేస్తున్న సుందర్ రావును చొక్కా పట్టుకుని లాక్కెళ్లి దాడి చేశారు. సెల్ ఫోన్ లాక్కుని ఫోటోలు, వీడియోలు తొలగించారు. విషయం తెలుసుకున్న విలేకర్లు జెడ్పీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సుందర్ రావుపై దాడిని ఖండించిన టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, కృష్ణచైతన్య రెడ్డి ఈటీవీ ప్రతినిధికి క్షమాపణ చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్సీపీ నేత జోగి రమేష్‌ను పోలీసులు గృహనిర్బంధం చేశారు. మిగతా జిల్లాల్లోనూ పెద్దఎత్తున అభ్యర్థులు నామపత్రాలు సమర్పించారు. చివరి రోజు కావడంతో పెద్దఎత్తున కార్యాలయాలకు వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. పోలీసులు సైతం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.


### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు



-మొదటిపేజీ తరువాయి

ఆశ్రయించామని తెలిపారు.

తమ పిటిషన్‌పై స్పందించిన సుప్రీంకోర్టు, అభ్యర్థుల తుది జాబితా ప్రకటనను అక్టోబర్ 25 వరకు వాయిదా వేయాలని, నామినేషన్ల దాఖలుకు స్వేచ్ఛ కల్పించాలని, అభ్యర్థులకు రక్షణ, సీసీటీవీ రికార్డింగ్ ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని జగన్ గుర్తుచేశారు. అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 19 మున్సిపాలిటీలలో తమ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, కానీ ఎస్ఈసీ కేవలం పరిమిత సంఖ్యలో కొన్ని చోట్ల మాత్రమే రీ-నామినేషన్లకు అవకాశం ఇచ్చిందని జగన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏకపక్ష విజయాల కోసం చంద్రబాబు నిబంధనలు మార్చుతున్నారని, ఇది మహాభారతంలోని మాయాజూదాన్ని తలపిస్తోందని ఆయన విమర్శించారు.

# 24వ వార్డులో వాల్మీకి రాజు ప్రచార జోరు!

### ప్రజల మధ్యకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి.. ఇంటింటికీ వెళ్లి మద్దతు అభ్యర్థన!

### ప్రజాసేవే లక్ష్యం – వార్డు అభివృద్ధే ధ్యేయం!

### ప్రతి ఓటరుతో మమేకం.. ప్రజల ఆదరణ కోసం ముమ్మర ప్రయత్నం!



ఎమ్మిగనూరు అక్టోబర్ 23 (మీ వార్త ప్రతినిధి హరి): కర్నూల్ జిల్లా న్యూస్ : ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల సందడి రోజురోజుకూ పెరుగుతోంది. 24వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వాల్మీకి రాజు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. వార్డులోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుంటున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మమేకమవుతూ తనకు మద్దతు తెలిపి, కౌన్సిలర్‌గా గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడటం, వారి అభిప్రాయాలను తెలుసుకోవడం, వార్డు అభివృద్ధిపై తన ఆలోచనలను వివరించడం ద్వారా ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు.

**ప్రజలే ప్రథమం... ప్రజాసేవే పరమావధి!**
ప్రజాప్రతినిధి అంటే కేవలం పదవిలో ఉండేవారు మాత్రమే కాదని, ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారే నిజమైన నాయకులని వాల్మీకి రాజు తన ప్రచారం ద్వారా వివరిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి తన వంతు కృషి చేసే నాయకత్వం అవసరమని పేర్కొంటున్నారు.ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ, ప్రతి ఒక్కరి అభిప్రాయానికి విలువనిస్తూ, వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేయాలన్నదే తన ఆకాంక్షగా ఆయన ఓటర్లకు తెలియజేస్తున్నారు.

**ఇంటింటికీ ప్రచారం...ఓటర్లతో ఆత్మీయ పలకరింపు!**
24వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న వాల్మీకి రాజు స్థానికులతో ఆత్మీయంగా మాట్లాడుతున్నారు. ప్రజల అవసరాలు, వార్డు సమస్యలు, మౌలిక సదుపాయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. ఎన్నికల్లో తనకు ఒక అవకాశం కల్పించాలని కోరుతూ ఓటర్లను కలిసి మద్దతు అభ్యర్థిస్తున్నారు.ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను అర్థం చేసుకోవడం, అవసరమైన సందర్భాల్లో స్పందించడం, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా పనిచేయడం ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొంటున్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

**24వ వార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత!**
వార్డులో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారం వంటి అంశాలు ప్రజల దైనందిన జీవితంలో కీలకమైనవి. ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో వార్డులోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేయడం వంటి అంశాలకు వాల్మీకి రాజు ప్రాధాన్యతనిస్తున్నారు.వార్డు అభివృద్ధి అంటే కేవలం హామీలకే పరిమితం కాకుండా, ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమేనన్న భావనతో ఆయన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

**కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ!**
ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండటం, వారి సమస్యలను ఓపికగా వినడం, సాధ్యమైనంతవరకు పరిష్కార మార్గాలను అన్వేషించడం ప్రజాసేవలో ముఖ్యమైన అంశాలు. ప్రజలకు చేరువగా ఉంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వాములయ్యే నాయకత్వం వార్డు అభివృద్ధికి దోహదపడుతుందనే అభిప్రాయాన్ని వాల్మీకి రాజు తన ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు.ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ప్రతి కుటుంబం ఎదుర్కొనే సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చొరవ చూపే విధంగా పనిచేయాలనే తన ఆలోచనలను ఓటర్లకు వివరిస్తున్నారు.

**మాటలకే పరిమితం కాకుండా... చేతల్లో ప్రజాసేవే లక్ష్యం!**

ప్రజల నమ్మకాన్ని సంపాదించడం, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం, వార్డు అభివృద్ధికి బాధ్యతాయుతంగా కృషి చేయడం ప్రజాప్రతినిధికి ఉండాల్సిన ముఖ్యమైన లక్షణాలు. ఈ లక్ష్యాలతోనే ప్రజల వద్దకు వెళ్తున్న వాల్మీకి రాజు తనకు ఒక అవకాశం కల్పించాలని కోరుతున్నారు.ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు సంకోచించని వాతావరణాన్ని కల్పిస్తూ, వార్డు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా పనిచేయాలన్న సంకల్పాన్ని ఆయన వివరిస్తున్నారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలనే ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నారు.

**వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్న రాజు!**
24వ వార్డులో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా వాల్మీకి రాజు నిర్వహిస్తున్న ప్రచారం ఎన్నికల వేళ ప్రాధాన్యత సంతరించుకుంది. వార్డులోని ప్రతి ఓటరును కలుసుకోవడం, తన అభ్యర్థిత్వాన్ని వివరించడం, ప్రజల ఆదరణను పొందడం లక్ష్యంగా ఆయన ప్రచార కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నారు.ప్రజలతో నేరుగా మమేకమవుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ, వార్డు అభివృద్ధికి కృషి చేసే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేయాలనే తన సంకల్పాన్ని వివరిస్తున్నారు.

**ప్రజల ఆశీర్వాదమే బలం...24వ వార్డు అభివృద్ధే ధ్యేయం!**
ప్రజల ఆదరణతో ప్రజాసేవకు అవకాశం లభిస్తుందని ఆశిస్తున్న వాల్మీకి రాజు, తనకు మద్దతు తెలిపి గెలిపించాలని 24వ వార్డు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వార్డు అభివృద్ధికి కృషి చేసే నాయకత్వాన్ని అందించాలనే లక్ష్యంతో తన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.ప్రజలకు చేరువగా ఉండటం.. వారి సమస్యలను అర్థం చేసుకోవడం.వార్డు అభివృద్ధికి కృషి చేయడం.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం.ఇవే తన రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమైన లక్ష్యాలుగా ఉండాలని ఆకాంక్షిస్తూ వాల్మీకి రాజు ఓటర్ల మద్దతును కోరుతున్నారు.

# స్థానిక ఎన్నికల్లో వైసీపీ విజయమే లక్ష్యంగా పని చేద్దాం – కుంచే రమణారావు



**అమలాపురం: అక్టోబర్ 23 ( మీ వార్త ప్రతినిధి )** స్థానిక ఎన్నికల నేపథ్యంలో అమలాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు అభ్యర్థులకు అండగా నిలుస్తూ, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు. నియోజకవర్గ ముఖ్య నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, శాసనమండలి సభ్యులు కుడుపూడి సూర్యనారాయణరావు తదితర నాయకులతో సమావేశమవుతూ స్థానిక ఎన్నికల వ్యూహాలపై చర్చిస్తున్నారు. అదే సమయంలో వైఎస్సార్సీపీ అభ్యర్థులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ, వారి విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులను స్వయంగా కలిసి పోటీకి సిద్ధం చేయడంతో పాటు, నామినేషన్ల దాఖలులో ప్రోత్సాహం అందించి, పలువురు అభ్యర్థులకు తన మద్దతు ప్రకటించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి అవసరమైన సహకారం అందిస్తూ నాయకులు, కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ, ప్రతి అభ్యర్థి విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయంతో, ఐకమత్యంతో కష్టపడి పనిచేయాలని కోరారు. ప్రజలతో మమేకమై పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాధనాల వెంకట్రావు, మాజీ సర్పంచ్ నక్క సంపత్ కుమార్, పందిరి సుబ్బరాజు, నేరేడుమెల్లి శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పెద్దమరివీడు అభివృద్ధే లక్ష్యం..

### ఎంపీటీసీ బరిలో సీబీ సుజాత



**గోనెగండ్ల, అక్టోబర్ 22 (మీ వార్త ప్రతినిధి హరి):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పెద్దమరివీడు ఎంపీటీసీ అభ్యర్థిగా సీబీ సుజాత గురువారం నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ నాయకులతో కలిసి సంబంధిత అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.

**గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత..**
ఈ సందర్భంగా సీబీ సుజాత మాట్లాడుతూ పెద్దమరివీడు గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**ప్రజాసేవే లక్ష్యంగా..**
ప్రజల ఆదరాభిమానాలతో సేవ చేసే అవకాశం లభిస్తే గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని సీబీ సుజాత వెల్లడించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పెద్దమరివీడు గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎంపీటీసీ ఎన్నికల బరిలో నిలిచినట్లు ఆమె పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన టీడీపీ అరాచక రాజకీయాలు

**యర్రగొండపాలెం (మీ వార్త విలేకరి )అక్టోబర్ 23** యర్రగొండపాలెం మండల కేంద్రంలో ఎంపీటీసీ నామినేషన్ల సందర్భంగా టీడీపీ నాయకులు దాడులకు తెగబడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నామినేషన్ వేయకుండా అడ్డుకున్న, పోలీసుల తీరు కూడా కూటమి ప్రభుత్వ కార్యకర్తల్లా ఉందని నిరసిస్తూ, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న ఈ చర్యలకు వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిరసిస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సాక్షిగా తమ నిరసనను వ్యక్తం చేశారు.



## గూడూరు మండల ఎంపీపీగా బొల్లా రాజేష్ నామినేషన్ దాఖలు



**గూడూరు: అక్టోబర్ 23 (మీ వార్త ప్రతినిధి )** గూడూరు మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) పదవికి కూటమి అభ్యర్థిగా బొల్లా రాజేష్ నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఆయన నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. గూడూరు మండలంలో కూటమి తరఫున ఎంపీపీ అభ్యర్థిగా బొల్లా రాజేష్ బరిలో నిలిచారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొంటూ అభ్యర్థికి మద్దతుగా నిలిచారు. నామినేషన్ దాఖలుతో గూడూరు మండల రాజకీయాల్లో ఎంపీపీ పదవిపై ఆసక్తి నెలకొంది.

## అల్లవరం మండల బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థిగా గనిశెట్టి అరవింద్




**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్, 23** అల్లవరం మండలం జడ్పీటీసీ బీజేపీ అభ్యర్థిగా గనిశెట్టి అరవింద్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన ప్రస్తుతం బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన స్వగ్రామం ఉప్పులగుప్తం మండలం సన్నవిల్లి గ్రామం. కూటమి పొత్తు లో భాగంగా తనకు సీటు కేటాయిస్తే పోటీ చేసి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే బడేటి చంటి భేటీ



**ఏలూరు, అక్టోబర్ 23 ( మీ వార్త ప్రతినిధి ):** జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే బడేటి చంటి ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌తో సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు, ఆశావహుల అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఎన్నికల నిర్వహణ, నాయకుల మధ్య సమన్వయం, పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై సమాలోచనలు జరిపారు.

## మోదుగగుంటలో వైసిపి నుంచి జనసేన పార్టీలో చేరిన 100 కార్యకర్తలు

### పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 23 (మీ వార్త ప్రతినిధి)** మండలంలోని మోదుగగుంట గ్రామంలో గ్రామాభివృద్ధిని కాంక్షించి పెద్దలంతా అభిప్రాయంతో ఎంపీటీసీ, సర్పంచ్, ఉప సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేసేందుకు ఏకతాటిపైకి వచ్చారు. శుక్రవారం తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాడేపల్లిగూడెం సొసైటీ చైర్మన్ సిద్ధ వీర్రాజు ప్రేరణతో, కామన గణపతి, ఏపూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 100 మంది కార్యకర్తలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధిని కాంక్షించి ఎంపీటీసీ, సర్పంచ్, ఉప సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆదర్శనీయం అన్నారు. మోదుగగుంట గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.జనసేనాని పవన్ కళ్యాణ్ పాలనాదక్షతకు, పారదర్శకతకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరే ప్రతి ఒక్కరికి తప్పక న్యాయం చేస్తామన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో మరింత అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి చిలకరాజు, కట్టా జానకి రామయ్య, చిట్టక్కన తిరుపతిరావు, కామన రామాంజనేయులు, రేలంగి ఆంజనేయులు, ధనుమాలు బాలగణేష్, కామన సుబ్రహ్మణ్యం, కామన సత్తయ్య, ఆతుకూరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ముగూడెం ఎంపిటిసి స్థానానికి ముగ్గురు నామినేషన్ దాఖలు



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 23 (మీ వార్త ప్రతినిధి)** మండలంలోని కొమ్ముగూడెం ఎంపీటీసీ స్థానానికి శుక్రవారం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. వాటిలో వీరేల్లి అనంతలక్ష్మి (టీడీపీ), వీరేల్లి మయూరి (టీడీపీ),చిగురుపాటి ఝాన్సీ రాణి (వైసీపీ), నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా పిడిఓ దేవా బత్తుల నాగదేవి నామినేషన్ పత్రాలను పరిశీలన చేసి, ఆర్వో కు పంపించారు. ఈ కార్యక్రమంలో సూర్పనా వెంకట్రావు, కూసులూరి రఘుప్రసాద్, ఉప్పాలాటి శ్రీను,సూర్పన ఆదినారాయణ, వీరేల్లి రాంబాబు, చిగురుపాటి మహేష్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసే ప్రజలు మన వైపు ఉన్నారు : షరణి పొంగూరు

**నెల్లూరు జిల్లా సిటీ అక్టోబర్ 23 (మీ వార్తా ప్రతినిధి )** 14వ డివిజన్‌లో నూతన పార్టీ కార్యాలయం ప్రారంభం. నారాయణ గారి అభివృద్ధిని చూసి ఎణూకే ఓటేస్తాం అంటున్నారు: షరిణి.మేయర్ అభ్యర్థి రూప్ కుమార్, కార్పొరేటర్ అభ్యర్థి 14వ కువ్వారపు బాలాజీని భారీ మెజారిటీతో గెలిపించండి.నెల్లూరు నగరంలో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. 14వ డివిజన్ నవాబ్‌పేట ఖీజ× కాలనీలో మంత్రి నారాయణ కుమార్తె పొంగురు షరిణి, మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్ మరియు కార్పొరేటర్ అభ్యర్థి కువ్వరాపు బాలాజీలు నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. డివిజన్‌కు విచ్చేసిన కూటమి నాయకులకు స్థానిక మహిళలు గజమాలలతో, పూలవర్షం కురిపించి మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా డివిజన్ స్థాయి ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ప్రారంభించారు...ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత రెండేళ్ల కూటమి ప్రభుత్వ అభివృద్ధి



పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను కూటమి నేతలు వివరించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న పొంగురు షరిణి మాట్లాడుతూ.. గతంలో నారాయణ గారి హయాంలో జరిగిన నగర సమగ్ర అభివృద్ధిని చూసి, ప్రజలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీకే ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని తెలిపారు. నగరంలో చేపట్టిన ఎండ్-టు-ఎండ్ రోడ్ల నిర్మాణం, కేవలం 3 నెలల్లోనే ఆర్ఎస్ఆర్ (=ా=) పాఠశాలను అంతర్జాతీయ స్థాయికి మార్చడం, పార్కుల్లో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు, కేజీ-టూ-పీజీ కాన్వెన్షన్ సెంటర్లు మరియు కేవలం 2 రూపాయలకు 20 లీటర్ల శుద్ధి చేసిన మినరల్ వాటర్ అందిస్తున్న తీరును ప్రచారంలో ప్రముఖంగా వివరించారు...అంతేకాకుండా 120 మంది మహిళలకు ఉపాధి కల్పించే స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్, రాబోయే డిసెంబర్ 31 నాటికి పూర్తయ్యే బ్లూ వాటర్ పైప్‌లైన్ పనులు, అలాగే జూన్ 12, 2027 నాటికి అందుబాటులోకి వచ్చే అత్యాధునిక భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ద్వారా నెల్లూరును మోడల్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. స్మార్ట్ సిటీ సాధనే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్‌కు, కార్పొరేటర్ అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నెల్లూరు నగర ప్రజలను ఆమె కోరారు.

# పెంటపాడు ఎంపీటీసీ-3 అభ్యర్థిగా బర్ల జయరాంబాబు నామినేషన్ దాఖలు

**పెంటపాడు, అక్టోబర్ 21 (మీ వార్త ప్రతినిధి)** పెంటపాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ పంచాయతీ బోర్డు మెంబర్ బర్ల జయరాంబాబు పెంటపాడు ఎంపీటీసీ-3 స్థానానికి వైసీపీ అభ్యర్థిగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఆయన తన పాపుపద్ద నుండి భారీ ఊరేగింపుగా ర్యాలీతో మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకుని, నామినేషన్ పత్రాల సెట్టు ను రిటర్నింగ్ అధికారి ప్రభాకర్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పంచాయతీ బోర్డు మెంబర్ గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, తాను ఎంపీటీసీ-3 లో అందరికీ సుపరిచితుడినని, అన్ని సామాజిక వర్గాల నుండి నాకు పూర్తి మద్దతు పలుకుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. గతంలో పంచాయతీలో మెంబర్ గా తన వార్డులో పార్టీలకతీతంగా చాలా సమస్యలు



పరిష్కరించానని అదే తనకు అదృష్టంగా భావిస్తున్నానని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సూరిబాబు మాట్లాడుతూ జయరాంబాబు ప్రజలతో మమేకమవడం అదే ఆయనకు శ్రీరామరక్ష అని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవే పరమావధిగా ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని, తన దగ్గరకు వచ్చిన వారికి లేదనకుండా తగిన ఆర్థిక సహాయం చేయడంలో ముందుంటారని చెప్పడంలో అతిశయోక్తి కాదని ఆయన అన్నారు. గ్రామంలోనే కాకుండా మండలంలో కార్యకర్తకు ఏదైనా సమస్య వస్తే సమస్య పరిష్కరించి తగిన ఆర్థిక సహాయం చేసే అలవాటు జయబాబుకు ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కునుకు పుల్లయ్య, కొలుపూరి శివ కిరణ్, లంకా రాజశేఖర్, ఆరుమిల్లి రవి, రెడ్డి శ్రీనివాస్, మారంపూడి ఏసుదాసు, చదలవాడ శ్రీనివాస్, ఉండ్రాజవరపు రాజు, తానేటి కుమార్ రాజా, కలింగ పెద లక్ష్మణరావు, మొఖమట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గొల్లపల్లి అమూల్య

**అమలాపురం: అక్టోబర్ 23 ( మీ వార్త ప్రతినిధి ):** మామిడి కుదురు మండల జెడ్పిటిసి ఎస్సి స్థానం కావడంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజోలు నియోజకవర్గం ఇన్చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య శుక్రవారం కూటమి శ్రేణులతో కలిసి వారి నివాసం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి మామిడి కుదురు చేరుకున్నారు. అక్కడ టీడీపీ,బీజేపీ,జనసేన నాయకులు అమూల్య కు ఘన స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అక్కడి నుండి అమలాపురం చేరుకొని ఎన్నికల అధికారులకు మామిడికుదురు జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ భూపతిరాజు సాయిబాబా రాజు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్



డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, రాజోలు మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి అనుచూరి సునీత పురుషోత్తం అడబాల సాయిబాబా తాడి సత్యనారాయణ, అనేకమంది జిల్లా నియోజకవర్గ మండల గ్రామస్థాయి



బాధ్యతలలో ఉన్న వారు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు తెలుగుదేశం పార్టీ అభిమానులు అమూల్య గారి అభిమానులు ఆమె వెంట ఉన్నారు.

# భారీ ర్యాలీతో ఎంపీటీసీ నామినేషన్లు



ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో నామినేషన్ల సమర్పణ.



జీలుగుమిల్లి మండలంలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో 9 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) అభ్యర్థులు శుక్రవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ముందుగా బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు. అనంతరం జీలుగుమిల్లి ప్రధాన కూడలికి చేరుకుని జగదాంబ అమ్మవారిని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అభ్యర్థులతో కలిసి దర్శించుకున్నారు. అక్కడి నుంచి ర్యాలీగా జీలుగుమిల్లి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని సంబంధిత అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు.

**నామినేషన్లు దాఖలు చేసిన కూటమి అభ్యర్థులు**

1. జీలుగుమిల్లి: కారం సుజాత
2. కామయ్యపాలెం: సోదేం విజయకుమారి
3. వంకవారిగూడెం: కుంజా రాంబాబు
4. తాటియాకులగూడెం: జాస్తి హేమ
5. రాచాన్నగూడెం: వెన్నెం మాధవి
6. అంకన్నగూడెం: జమ్మి గోపి
7. ములగలంపల్లి: వనమా శాంతి
8. దర్భగూడెం: పద్దం వెంకటకృష్ణ
9. పి అంకంపాలెం. బుద్ధ రజిని

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గద్ద మణు గు రవికుమార్, పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, బండారు అనిల్ కుమార్, ఉండవల్లి సోమసుందరం, జాస్తి సత్యనారాయణ, సూరిశెట్టి మహేష్, గుడపాటి పుల్లయ్య, గుడపాటి అరుణ్ కుమార్, పానుగంటి శ్రీను, నాలి శ్రీను, సంకుల రామకృష్ణ, గూడెల్లి లక్ష్మీనారాయణ, కోర్స దుర్గారావు, తమ్మన సాంబ, చాపా రవి, కుంజా రమేష్, రాయి సుబ్బారావు, వనమా రాంబాబు, చిర్రి శ్రీను, కోలా మధు, రూపా సత్యనారాయణ, కొప్పుల శ్రీకాంత్, సొంటి రామకృష్ణ, , మద్దాల రమేష్, దేవుడు శ్రీను తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు..

## 18,19 వార్డుల్లో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

### అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటు వేయాలని అభ్యర్థన



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 23 ( మీ వార్త ప్రతినిధి ):.** మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టిస్తోంది. శుక్రవారం ఉదయం పట్టణంలోని 18, 19 వార్డుల్లో కూటమి ప్రచారం హోరెత్తింది. మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి రొంగల అనూష ఆధ్వర్యంలో 18వ వార్డు కూటమి అభ్యర్థి నంబూరి రామచంద్రరాజు 19వ వార్డు కూటమి అభ్యర్థి వేమూరి శ్రీనివాసరావు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గా గెలిచిన తర్వాత పట్టణ అభివృద్ధే లక్ష్యంగా, వార్డుల్లోని డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారాన్ని దూసుకుపోయేలా చేశారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

## నామినేషన్లు దాఖలు చేసిన కూటమి, వైసీపీ కి చెందిన ఎంపీటీసీ అభ్యర్థులు





**జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి):** జి మాడుగుల సెగ్మెంట్ 1 నుంచి, టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా మత్స్యరాస నారాయణరాజు, వైసిపి అభ్యర్థి కిముడు రాంబాబు. సెగ్మెంట్ 2 నుంచి ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థిగా గబ్బాడి కుమారి , వైసీపీ అభ్యర్థిగా మత్స్యరాస విజయకుమారి, సెగ్మెంట్ 2 కి స్వతంత్ర అభ్యర్థిగా కొఠారి చిన్న తల్లి ఎంపీటీసీ అభ్యర్థులుగా శుక్రవారం నాడు నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి అధిక సంఖ్యలో పార్టీ మద్దతు దారులతో మండల పరిషత్ కార్యాలయం చేరుకొని నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి విద్యాసాగర్ .అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎస్ డేవిడ్ రాజ్.సెగ్మెంట్ 1 అభ్యర్థి నారాయణరాజు, కిముడు రాంబాబు, సెగ్మెంట్ 2, అభ్యర్థి గబ్బాడి కుమారి , మత్స్యరాస విజయ కుమారి,నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు, అనంతరం నారాయణరాజు, రాంబాబు, కుమారి, విజయ కుమారి, మాట్లాడుతూ జిమాడుగుల సెగ్మెంట్ వన్, టూ ,లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామ ని ఈ సందర్భంగా తెలియజేశారు.

## జిమాడుగులలో ఫ్రైడే ఫ్రైడే అవగాహన కార్యక్రమం

**జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి)** జిమాడుగుల మండల కేంద్రం రామాలయం వీధి నందు అల్లూరి సీతారామరాజు జిల్లా మలేరియా శాఖ అధికారి తులసిరావు ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిమాడుగుల గ్రామంలో పలు వీధులలో ఆరోగ్య విస్తరణ



అధికారి నడిగట్ల ప్రకాష్ మరియు ఆశ కార్యకర్తల ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ, ప్రతి ఇంటిలో నీటి నిలువలు ఉంచకూడదని , మురుగు కాలువలలో నీటి నిలువలను చేరుకోవడం, చెత్తాచెదారం పెరగడం, చెత్త ఉంచడం వలన దోమలు ప్రభావం పెరిగి వాటి వల్ల ప్రజలు అనేక రోగాలు బారిన పడతారని, మలేరియా, డెంగ్యూ, పలు రకాల విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని ఆశ కార్యకర్తలు ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా మలేరియా శాఖ అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మలేరియా కు సంబంధించిన ల్యాబ్ రికార్డులను తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కంబిడి సుబ్రహ్మణ్యం ,హెల్త్ అసిస్టెంటెంట్ కొత్తం దొర ,సోంబాబు, ఏఎన్ఎం గాయత్రి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## నామినేషన్ కేంద్రం వద్ద పోలీసుల పటిష్ట బందోబస్తు

### జి మాడుగుల ఎస్సై సాయిరాం పడాల్ పర్యవేక్షణ

**జి.మాడుగుల (మీ వార్త ప్రతినిధి):** జి మాడుగుల మండల కేంద్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో చివరి రోజు కావడంతో జి.మాడుగుల మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రం వద్ద జి మాడుగుల ఎస్సై సాయిరాం పడాల్ ఆధ్వర్యంలో పోలీసులు బృందం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల దాఖలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ




సంఘటనలు, ఘర్షణలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. నామినేషన్ కేంద్రం పరిసరాల్లో పోలీసు సిబ్బందిని మోహరించి, అభ్యర్థులు, వారి అనుచరుల కదలికలను ఎస్సై సాయి రామ్ పడాల్ పర్యవేక్షించారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థితో పాటు మరో ఇద్దరిని మాత్రమే కేంద్రంలోకి అనుమతించారు. ఇతరులు గుంపులుగా చేరకుండా నియంత్రణ చర్యలు చేపట్టారు. కేంద్రం వద్ద రద్దీ పెరగకుండా, నామినేషన్ల ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకున్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు పోలీసు అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించారు.

# మేకలు,గొర్రెలకు ముమ్మరంగా పారుడు వ్యాధి టీకాలు.

కాశీపట్నం మండలంలో ప్రత్యేక పశువైద్య శిబిరాలు.
404 జీవాలకు టీకాలు వేసిన పశుసంవర్ధక శాఖ.
వర్షాకాలంలో పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన.



**అనంతగిరి,అక్టోబర్ 23 ( మీ వార్త )** వర్షాకాలంలో మేకలు,గొర్రెలకు సోకే ప్రమాదకరమైన పారుడు వ్యాధి నివారణకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలో విస్తృతంగా ముందస్తు టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు.కాశీపట్నం పశువైద్యాధికారి డా సాగిరి గణేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.ఈ శిబిరాల్లో భాగంగా కాశీపట్నం పంచాయతీ పరిధిలోని బంగారమ్మపేట,టోకూరు పంచాయతీ పరిధిలోని పూలుగుడ,మరియు పినకోట పంచాయతీ పినకోట గ్రామాలలో సిబ్బంది పర్యటించారు.మొత్తం 248 మేకలు, 156 గొర్రెలకు (మొత్తం 404 జీవాలకు) పారుడు వ్యాధి నిరోధక టీకాలను విజయవంతంగా వేశారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి డా సాగిరి గణేశ్వరరావు మాట్లాడుతూ..వర్షాకాలంలో జీవాలకు పారుడు వ్యాధి సోకే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు.ఈ వ్యాధి బారిన పడిన మేకలు,గొర్రెలకు సకాలంలో సరైన వైద్యం అందించకపోతే మరణాలు సంభవించే ముప్పు ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే పశు పోషకులు ముందస్తుగా నిరోధక టీకాలు వేయించుకోవడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో పశువుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పశుసంవర్ధక శాఖ తరచుగా ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని ఆయన తెలిపారు.గ్రామాల్లోని పశువులకు గానీ,మేకలు,గొర్రెలకు గానీ ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా పెంపకందారులు నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.వెంటనే ఆయా గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉండే పశుసంవర్ధక శాఖ సిబ్బందిని లేదా సంబంధిత పశువైద్యాధికారిని సంప్రదించి సకాలంలో చికిత్స అందించాలని కోరారు.ఈ ప్రత్యేక వైద్య శిబిరాల్లో పశువుల సంరక్షణ,వర్షాకాలంలో వచ్చే వివిధ వ్యాధులు-వాటి లక్షణాలు మరియు తీసుకోవాల్సిన నివారణ చర్యలపై పశుగ్రాస పెంపకందారులకు నిపుణులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సుంకరమెట్ట పశు వైద్యాధికారి డా శీనయ్య, కించుమండ పశువైద్యాధికారి డా రాజశ్రీ మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది,స్థానిక పశుపోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్ద యాదర సర్పంచ్ మరో ఏడుగురుపై క్రిమినల్ కేసు కొట్టివేత.

మచిలీపట్నం స్పెషల్ మొబైల్ కోర్టు తీర్పు...



**మచిలీపట్నం, అక్టోబర్ 23 (మీ వార్త ప్రతినిధి)** మచిలీపట్నం మండలం పెద్దయదర సర్పంచ్ గళ్ళ తిమోతి మరో ఏడుగురుపై బందరు తాలూకా పోలీసులు నమోదు చేసిన క్రిమినల్ కేసును ఐదు సంవత్సరాల విచారణ అనంతరం కేసు కొట్టివేస్తూ నిందితులను నిర్దోషులుగా విడుదల చేస్తూ మచిలీపట్నం స్పెషల్ మొబైల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.బి టి. ఎస్ సుందరి శుక్రవారం సాయంత్రం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం మచిలీపట్నం మండలం పెద్దయదర చెందిన ఎన్. ఆర్. జి.ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ బడే శ్రీనివాసరావును 2021 జూన్ 29వ తేదీ సాయంత్రం గళ్ళ తిమోతి( 34 )ముళ్ళపూడి కుమారస్వామి (36) గుమ్మళ్ళ వీరాంజనేయులు (28) కంచర్లపల్లి సీతారామాంజనేయులు ఎలియాస్ పెద్ద సీతయ్య( 33)), కంచర్లపల్లి చిన్న సీతయ్య(32) కంచర్లపల్లి నాగ సీతయ్య (32 )వికృతి నారాయణరావు (61) ముళ్ళపూడి నరేంద్రబాబు( 65) కలిసి దౌర్జన్య పూర్వకంగా బడే శ్రీనివాసరావుని నిర్బంధించి బెదిరించారని బందరు తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు పై బందరు తాలూకా పోలీసులు నిందితులు ఎనిమిది మందిపై ఇండియన్ పీనల్ కోడ్ 353, 341,34 సెక్షన్ల కింద క్రైమ్ నెంబర్ 335 / 21 గా కేసు నమోదు చేసి చార్జీ షీట్ దాఖలు చేశారు. ఆరు సంవత్సరాల పాటు సుదీర్ఘకాలంగా కేసు విచారణ జరిగింది. నిందితులు మేము జనసేన పార్టీ కార్యకర్తలమని పెదయాదర గ్రామంలో జనసేన జెండాపై గళ్ళ తిమోతి సర్పంచ్ గా గెలవడం ఓర్వలేక పెదయాదర కి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కుట్ర పన్ని అప్పటి ఎమ్మెల్యే సహకారంతో అక్రమంగా కేసు బనాయించారని తమ వాదన కోర్టు ముందు ఉంచారు. కేసు విచారణ అనంతరం ఉభయ వర్గాల వాద ప్రతివాదనలు విన్న పిదప నిందితులపై నేరారోపణకు తగిన సాక్ష్యాధారాలు లేవని కేసు కొట్టివేస్తూ న్యాయమూర్తి జేబీటీఎస్ సుందరి తీర్పు చెప్పారు. నిందితులు తరఫున లంకిశెట్టి బాలాజీ, వందంశెట్టి జగతి శ్రీ, లంకిశెట్టి సాయి ఫణి సంతోష్, చిన్నంశెట్టి ఆశా నాగ మౌనిక న్యాయవాదులుగా వ్యవహరించారు. ఎంతోకాలంగా కేసు విచారణలో తిరిగిన చివరకు న్యాయం గెలిచిందని పెదయాదర నుండి నుండి ఎంపీటీసీగా నామినేషన్ వేసిన రోజునే న్యాయదేవత తీర్పు తమకు అనుకూలంగా రావడం ఎంతో సంతోషంగా ఉందని సర్పంచ్ గల్లా తిమోతి హర్షం వ్యక్తం చేశారు. నిందితులు న్యాయవాదులను ఘనంగా సన్మానించారు.

# గూడూరు మండల ఎంఆర్ఓపై ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు

ఎన్నికల అధికారులకు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ నాయకులు సొంటి నాగరాజు

**పెడన అక్టోబర్ 23(మీ వార్త ప్రతినిధి)**
కుల ధ్రువీకరణ పత్రం జారీలో జాప్యం, దురుసు ప్రవర్తనపై విచారణ జరపాలని విజ్ఞప్తి
గూడూరు: గూడూరు మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ)పై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు అందజేశారు. కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయడంలో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేశారని, అభ్యర్థి పట్ల అవమానకరంగా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.పెడన అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గూడూరు మండలం నుంచి జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేయనున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ ఫిరోజ్ బేగ్, నామినేషన్ దాఖలు చేసేందుకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రం కోసం ఎంఆర్ఓ కార్యాలయాన్ని సంప్రదించినట్లు ఫిర్యాదులో వివరించారు. అయితే, సకాలంలో ధ్రువీకరణ పత్రం జారీ చేయకుండా జాప్యం చేశారని, నామినేషన్ గడువు ముగిసే వరకు ప్రక్రియను కొనసాగించాలనే ఉద్దేశంతో వ్యవహరించినట్లు అనుమానాలు వ్యక్తం చేశారు.అదేవిధంగా, ధ్రువీకరణ పత్రం జారీకి సంబంధించి డబ్బులు ఆశించారని, అభ్యర్థి పట్ల గౌరవప్రదంగా వ్యవహరించలేదని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఈ ఆరోపణలు ఎన్నికల సమయంలో అధికారుల నిష్పాక్షికతపై ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఎంఆర్ఓ వ్యవహారశైలిపై కాలపరిమితితో కూడిన నిష్పాక్షిక విచారణ జరపాలని, కుల ధ్రువీకరణ పత్రం జారీలో జరిగినట్లు ఆరోపిస్తున్న జాప్యం, డబ్బుల డిమాండ్పై దర్యాప్తు చేయాలని కోరారు. అలాగే, అభ్యర్థి దరఖాస్తును నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని, నామినేషన్ దాఖలుపై జాప్యం ప్రభావం చూపిందా అనే అంశాన్ని



పరిశీలించి, ఆరోపణలు నిర్ధారణ అయితే తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కృత్తివెన్ను మండలం ఎం పి టి సి అభ్యర్థులు గా నామినేషన్

**కృత్తివెన్ను అక్టోబర్ 23(మీ వార్త ప్రతినిధి)**
ఈ రోజు కృత్తివెన్ను మండలం (చెరుకుమిల్లి యండపల్లి) ఎమ్ పి టీసి అభ్యర్థులుగా జనసేన పార్టీ తరుపున యర్రంశెట్టి నాగ శ్రీదేవి,పిన్నెంటి వెంకట సూర్యకుమారి,బాండ్ రెడ్డి మహాలక్ష్మి,పిన్నెంటి జ్యోతి,నామినేషన్లు వేశారు. వారివెంట మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు పార్టీ అధిష్టానం ఎవరిని నిర్ణయిస్తే వారే అభ్యర్థిగా ఉంటారు.



# అవినీతి లంచగొండులను పునాదుల నుంచి తీసివేయాలి...

. భారత్ ఎలక్ట్రానిక్స్ విజిలెన్సు అధికారి కె. శ్రీధర్ బాబు



**మచిలీపట్నం అక్టోబర్ 23.. (మీ వార్త ప్రతినిధి)** భారతదేశ పవిత్రతను కాపాడడానికి లంచగొండులను, అవినీతికి దోహదపడి వ్యక్తులను పునాదుల నుండి తీసివేయాలని భారత్ ఎలక్ట్రానిక్స్ విజిలెన్సు అధికారి శ్రీధర్ బాబు అన్నారు. అవినీతి నిరోధక దినోత్సవం వారోత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం మచిలీపట్నం లేడీ యాంప్తుల్ ప్రభుత్వ బాలికల కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే అవినీతి లంచగొండి పై పోరాటానికి నడుము కట్టాలని అన్నారు. ఏ ప్రభుత్వ శాఖలోనైనా లంచం అడిగే వ్యక్తులను పసిగట్టి అవినీతి నిరోధక శాఖకు అప్పగించాలని ప్రభుత్వం నుండి జీతాలు తీసుకుంటూ అవినీతికి లంచగొండికి పాల్పడి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రిన్సిపాల్ పి.లక్ష్మి మాట్లాడుతూ అవినీతిపరులు,లంచగొండల వలన సమాజం పాడైపోతుందని వారిని అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కేంద్ర స్థాయిలో విజిలెన్స్ అధికారులు,రాష్ట్రస్థాయిలో అవినీతి నిరోధక శాఖ అధికారులు నిరంతరం పనిచేస్తున్నారని ఇరువురు తెలియజేశారు.అనంతరం విద్యార్థులతో పౌరుల సమగ్రతా ప్రతిజ్ఞ, పురవీధుల్లో అవినీతికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్.ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాధ్ బాబు అధ్యాపకులు విజయశ్రీ, పార్వతి, మున్వర్, శ్రీనివాస్, జయప్రకాష్ పాల్గొన్నారు.

# దోమతెరలు పంపిణీ చేసిన డాక్టర్ మణికంఠేశ్వర్.



**జీలుగుమిల్లి. (మీ వార్త ప్రతినిధి)** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని పలు గ్రామాలలో శుక్రవారం మలేరియా సమస్య ఆత్మిక గ్రామాలలో మడక వారి గూడెం లో దోమతెరలు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ మణికంఠేశ్వరన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు .పలు గ్రామాలలో మలేరియా పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. దోమతెరలు వాడే విధానంపై ప్రజలకు వివరించారు. ఈ దోమతెరలు మూడు సంవత్సరాలు పనిచేస్తాయని ఇవి ఉపయోగించడం ద్వారా మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా రక్షణ పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ శ్రీనివాసరాజు. హెల్త్ అసిస్టెంట్ కూ రం ప్రసాద్. రవీంద్ర. ప్రధానోపాధ్యాయులు పుల్లారావు. వెల్ఫేర్ అసిస్టెంట్ రేవతి. వైద్య సిబ్బంది. అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన గొల్లపల్లి అమూల్యలి

**రాజోలు/మామిడికుదురు/ అమలాపురం(మీ వార్త విలేఖరి)**



మామిడి కుదురు మండల జెడ్పిటిసి ఎస్సి స్థానం కావడంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజోలు నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య అనుహంగా జడ్పిటిసి రేసులోకి రావడం జరిగింది ఈ క్రమంలో ఈరోజు కూటమి శ్రేణులతో కలిసి కోలాహలంగా వారి నివాసం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి మామిడి కుదురు చేరుకున్నారు. అక్కడ కూటమి శ్రేణులు అమూల్య గారికి ఘన స్వాగతం పలికారు అక్కడ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అక్కడి నుండి అమలాపురం చేరుకొని ఎన్నికల అధికారులకు మామిడికుదురు జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ భూపతిరాజు సాయిబాబా రాజు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, రాజోలు మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి అనుచూరి సునీత పురుషోత్తం అడబాల సాయిబాబా తాడి సత్యనారాయణ, అనేకమంది జిల్లా నియోజకవర్గ మండల గ్రామస్థాయి బాధ్యతలలో ఉన్న వారు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు తెలుగుదేశం పార్టీ అభిమానులు అమూల్య గారి అభిమానులు ఆమె వెంట ఉన్నారు.

# పెడన లో జోరుగా స్థానిక సంస్థల ఎన్నికల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం.



పెడన అక్టోబర్ 23(మీ వార్త ప్రతినిధి) పెడన పట్టణం ఎన్నికల్లో భాగంగా 12వ వార్డు లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న శ్రీమతి జక్కుల హేమమాలిని మరియు చైర్ పర్సన్ గా పోటీ చేస్తున్న శ్రీమతి కటకం నాగ కుమారి విజయాన్ని కాంక్షిస్తూ కృష్ణాజిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి ఉప్పాల హారిక టౌన్ లో జరుగు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అవార్డు ప్రజలు పాల్గొన్నారు...

# జి.మాడుగుల జెడ్పీటీసీ స్థానానికి చిట్టపులి మహేశ్వరి నామినేషన్

**జీ.మాడుగుల(మీ వార్త ప్రతినిధి)** అల్లూరి సీతారామరాజు జిల్లా జీ మాడుగుల మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో జీ.మాడుగుల మండల జెడ్పీటీసీ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పలువురు పేర్లు వినిపించిన, నామినేషన్ల చిట్టచివరి రోజు అయిన శుక్రవారం వరకు అధిష్టానం నుంచి ఎవరికి కూడా ఒక భరోసా లభించకపోవడంతో చిట్టపులి మహేశ్వరి ముందుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున జిమాడుగుల జడ్పిటిసిగా నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం సాయంత్రం వైకాపా అధిష్ఠానం దాదాపు చిట్టిపుల్లి మహేశ్వరి పేరు ఖరారు చేసినట్లు సమాచారం..!!. 40 ఏళ్ల రాజకీయ వారసత్వం, ప్రజల్లో ఉన్న మంచి పేరుతో పాటు పాడేరు శాసనసభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆశీస్సులు మహేశ్వరికే ఉండటం ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది.!!



అపార ప్రజాసేవ బలమైన రాజకీయ పునాది

మూడు తరాల వారసత్వం: జమీందారీ వ్యవస్థ ముగిసిన నాటి నుంచి సోలభం పంచాయతీని లో 3 సార్లు సర్పంచ్‌గా సేవలందించిన కీర్తిశేషులు ఐసరం అంగనాయుడు కుటుంబం కావడం, భర్త ఐసరం హనుమంతరావు రెండుసార్లు సర్పంచ్‌గా, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తుండటం ఈమెకు కలిసివచ్చే అవకాశం.

రైతు సాధికారత – విద్యార్హత: ఉద్యానవన శాస్త్రంలో పట్టభద్రురాలైన (బీఎస్సీ) మహేశ్వరి, రైతు సాధికార సంస్థ ద్వారా వందలాది మంది గిరిజన రైతులకు శిక్షణ ఇచ్చి, ఉద్యాన రైతులకు విక్రయ వసతులు కల్పిస్తూ మంచి గుర్తింపు పొందారు.పార్టీ పట్ల నిబద్ధత, మహిళా విద్యావంతురాలు కావడం తో మండల వైసిపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది., దీనికి తోడు మాడుగుల మండలంతో పాటు వివిధ మండలాల్లో వీరికి కుటుంబాల మద్దతు ఉండటంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆమె వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది..!అధిష్ఠానం తో పాటు ప్రజల ఆశీస్సులతో గెలిస్తే జి.మాడుగుల మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్ది, 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంటానని మహేశ్వరి తెలిపారు.

# అలంపురంలో కూటమి అభ్యర్థుల జోరు ప్రచారం





**పెంటపాడు అక్టోబర్ 23 (మీ వార్త ప్రతినిధి)** పెంటపాడు మండలం అలంపురం గ్రామంలో పరిషత్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్లి మద్దతు కూడగట్టే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. జెడ్పీటీసీ అభ్యర్థి తనబుద్ధి రవికిరణ్, ఎంపీపీ అభ్యర్థి రామలక్ష్మి తరఫున ఆమె భర్త పుల్లా బాబీ, ఎంపీటీసీ-1 అభ్యర్థి ఆంజనేయులు కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా అలంపురంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. జెడ్పీటీసీ అభ్యర్థి తనబుద్ధి రవికిరణ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే ఎన్నికల బరిలోకి వచ్చాం అన్నారు. మాకు ఒక అవకాశం కల్పిస్తే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తాం అని తెలిపారు. ఎంపీపీ అభ్యర్థి రామలక్ష్మి తరఫున పుల్లా బాబీ మాట్లాడుతూ ప్రజల ఆదరణే మా బలం అన్నారు. తన గెలుపు అల్లంపురం గ్రామ ప్రజల గెలుపన్నారు.గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఎంపీటీసీ-1 అభ్యర్థి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాను. ప్రజలకు అందుబాటులో ఉంటాను. అభ్యర్థులకు మద్దతుగా సీనియర్ నాయకుడు తనబుద్ధి భోగేశ్వరరావు పాల్గొని, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువుకు దూరమైన వారికి ఓపెన్ స్కూల్ సువర్ణావకాశం







## అడ్మిషన్లపై అవగాహన కల్పించిన అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్

**జి.మాడుగుల(మీ వార్త ప్రతినిధి )** చదువు మధ్యలో మానేసిన వారు, వివిధ కారణాలతో పాఠశాల, కళాశాల విద్యకు దూరమైన వారు ఏపీ ఓపెన్ స్కూల్(సార్వత్రిక విద్యాపీఠం) ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసుకోవాలని పరీక్షల సహాయ కమిషనర్ ఆర్. శశికుమార్ పిలుపునిచ్చారు.
ఏపీ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ఎన్రోల్మెంట్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం జి.మాడుగుల మండలంలో పర్యటించి కొత్తగా ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్లను సందర్శించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏపీటీడబ్ల్యూఆర్ బాలుర పాఠశాలతో పాటు పలు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ ద్వారా చదువుకునేందుకు వయోపరిమితి, అర్హతలు, తరగతుల నిర్వహణపై వివరించారు. ఓపెన్ పదో తరగతిలో చేరేందుకు 2026 ఆగస్టు 31 నాటికి 14 ఏళ్లు నిండి, చదవడం, రాయడం వచ్చి ఉండాలని తెలిపారు. ఇంటర్మీడియట్‌లో చేరేందుకు పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు 15 ఏళ్లు నిండి ఉండాలని పేర్కొన్నారు. తరగతులు సెలవు దినాల్లో నిర్వహిస్తారని తెలిపారు. అడ్మిషన్ ఫీజు చెల్లించేందుకు అక్టోబర్ 31 చివరి తేదీగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఏపీటీడబ్ల్యూఆర్ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు సంబంధిత కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో చినార్కూర్, కూనవరం-2 ఎంపీటీసీ అభ్యర్థులుగా నామినేషన్.







**కూనవరం, అక్టోబర్ 23 ( తెలుగు రాష్ట్రం విలేఖరి )** పోలవరం జిల్లా,కూనవరం మండలం చినార్కూర్ మరియు కూనవరం-2 సెగ్మెంట్ల నుండి టీడీపీ, బీజేపీ పోర్టీలు బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థులు రెండు నామినేషన్లు వేయడం జరిగింది. చినార్కూర్ అభ్యర్థిగా సోడే రమాదేవి, కూనవరం-2 అభ్యర్థిగా బట్టు అరుణకుమారి నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచించే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసమే పనిచేస్తామని గ్రామంలో అభివృద్ధి పనులలో ముందుండి నడిపిస్తామని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలను భాగస్వాములు చేస్తూ సమస్యల పరిష్కారమే ధ్యాయంగా పనిచేస్తూ అంతఃకరణ శుద్ధితో ఉంటామని మీ అమూల్యమైన ఓటు గాజు గ్లాసు గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో మమ్మల్ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర కుమార్ అరకు పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ మచ్చ వినయ్ ప్రసాద్ కూనవరం మాజీ వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు కుంజా అనిల్ సోడే ముత్తయ్య మడివి కామయ్య శ్యామల లింగారావు శ్యామల రామిశెట్టి తాటి రాంబాబు వంజం లక్ష్మణ్ వెట్టి సురేష్ ముచ్చిక చంద్రావు ముచ్చక రాముడు శ్యామల కన్నయ్య తుష్టి రమేష్ శ్యామల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చోడగం నాంచారమ్మ, &ఎంపీపీ అభ్యర్థి బొల్లా రాజేష్ నామినేషన్ కార్యక్రమం



**గూడూరు అక్టోబర్ 23(మీ వార్త ప్రతినిధి)** గూడూరు కూటమి బలపరిచిన గూడూరు మండలం జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చోడగం నాంచారమ్మ, మరియు ఎంపీపీ అభ్యర్థి బొల్లా రాజేష్ నామినేషన్ కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, టిడిపి రాష్ట్ర నాయకులు కొనకళ్ళ బుల్లయ్య పాల్గొని. అభ్యర్థులకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, కూటమి తరుపున పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థులకు తమ మద్దతు తెలిపి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి విజయంతో ముందుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపి నాగ బాబు, ప్రధాన కార్యదర్శి తోట వేణు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నం హరి రామ కృష్ణ,మాజీ ఎంపీపీ కాసగాని శ్రీను,తలుపుల కృష్ణ, ఎన్ ఏ బేగ్, యర ప్రసాద్, కాట్రగడ్డ సత్య నారాయణ, రసంశెట్టి దుర్గ రావు, చోడగం శ్రీను, బొర్రా శ్రీను, భాదర్ల కిషోర్, బొర్రా నాగరాజు, మురల ధనుష్,బేతల స్వామి, ఎజ్జు శివాజీ, గొరి పర్తి చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా తుర్రం బాబురావు నామినేషన్ దాఖలు




**చింతూరు, అక్టోబర్ 23, మీ వార్త ప్రతినిధి:** చింతూరు మండలం చట్టి గ్రామ పంచాయతీ ఎంపీటీసీ స్థానానికి కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తుర్రం బాబురావు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు.చట్టి ఎంపీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న తుర్రం బాబురావు అభ్యర్థిత్వంతో స్థానిక రాజకీయాల్లో ఎన్నికల సందడి నెలకొంది. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ,గ్రామాల అభివృద్ధికి కృషి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నారు.ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో చట్టి గ్రామ పంచాయతీ పరిధిలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి.రానున్న రోజుల్లో అభ్యర్థుల ప్రచారం, ఎన్నికల సమీకరణాలు మరింత వేడెక్కే అవకాశం ఉంది.

## ఎన్నికల వేళ పోలీసుల విస్తృత తనిఖీలు

**జి.మాడుగుల (మీ వార్త ప్రతినిధి)**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల వేళ పోలీసు చెక్‌పోస్టును ఏర్పాటు చేసి వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఎస్సై సాయిరాం పడాల్ ఆధ్వర్యంలో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. చెక్‌పోస్టు మీదుగా రాకపోకలు సాగించే వాహనాలను ఆపి అవసరమైన పత్రాలను తనిఖీ చేస్తున్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం, ఓటర్లను ప్రలోభపెట్టే ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా పెంచారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా ముందస్తు చర్యలు చేపడుతూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికలు ముగిసే వరకు తనిఖీలు కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నారు.

## కూటమి ఎంపీటీసీ అభ్యర్థులుగా భూక్యా అనిత,బత్తుల నాగమణి నామినేషన్లు





**చింతూరు, అక్టోబర్ 23, మీ వార్త ప్రతినిధి:** చింతూరు మండలంలోని ఏడుగురాళ్లపల్లి పంచాయతీ పరిధిలో ఎంపీటీసీ స్థానాలకు కూటమి అభ్యర్థులుగా భూక్యా అనిత, బత్తుల నాగమణి శుక్రవారం నామినేషన్లు దాఖలు చేశారు.ఈ మేరకు ఎన్నికల అధికారికి తమ నామినేషన్ పత్రాలను అందజేశారు.స్థానికంగా ప్రజల మద్దతుతో విజయం సాధించి, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలనే లక్ష్యంతో అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. నామినేషన్ల దాఖలుతో ఏడుగురాళ్లపల్లి పంచాయతీ పరిధిలో ఎన్నికల వాతావరణం నెలకొంది.

## కూనవరం జడ్పీటీసీ అభ్యర్థిగా జనసేన నేత కుంజా అనిల్ నామినేషన్.



**కూనవరం అక్టోబర్ 23.మీ వార్త ప్రతినిధి :** కూనవరం మండలం జనసేన పార్టీ ఉద్యమ నాయకుడు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న కుంజా అనిల్ కూనవరం జడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆదివాసి సమస్యలు పూర్తిగా తెలిసిన నాయకుడిగా ప్రతి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. అతి చిన్న వయసులో ప్రజల సమస్యలు పోరాడే ఒక నాయకుడిగా ముందుకు రావడం చాలా మంచి పరిణామం అని మిత్రులు ప్రజాసంఘాల నాయకులు వివిధ రాజకీయ నాయకులు పార్టీ శ్రేయోభిలాషులు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కో-ఆర్డినేషన్ మెంబర్ మచ్చ వినయ్, మండల అధ్యక్షుడు దాసరి నరేంద్ర కుమార్, మాజీ వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, సోడే ముత్తయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం మండలంలో 22 ఎంపీటీసీ స్థానాలకు 122 మంది నామినేషన్లు దాఖలు



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 23 (మీ వార్త ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తాడేపల్లిగూడెం మండలంలోని 22 ఎంపీటీసీ స్థానాలకు గాను మూడు రోజులుగా కొనసాగిన నామినేషన్ల ప్రక్రియలో 122 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏవీ. సూరిబాబు శుక్రవారం మీడియా కు తెలిపారు. ఈ ప్రక్రియలో టీడీపీ -37, జనసేన-29, వైయస్సార్సీపి-46, స్వతంత్రులు-9, బీజేపీ-1 మంది వివిధ పార్టీల నుంచి 122 మంది నామినేషన్ దాఖలు చేసినట్లు ఆయన వివరించారు. ఆర్వో తో పాటు ఎంపీడీవో వి. చంద్రశేఖరం ఉన్నారు.

## జి మాడుగుల మండల ఎంపీటీసీ స్థానాలకు 93 నామినేషన్లు స్వీకరణ

**జి మాడుగుల (మీ వార్త ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండలంలోని మొత్తం 15 ఎంపీటీసీ సెగ్మెంట్లకు బుధవారం నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా మొదటి రోజు ఒక్క నామినేషన తో ప్రారంభమైంది, రెండో రోజు గురువారం నాడు అత్యధికంగా 53 నామినేషన్లు రాగా మూడో రోజు అయిన శు క్రవారం 39 నామినేషన్లు మాత్రమే నమోదు అయినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి విద్యాసాగర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎస్ డేవిడ్ రాజు తెలిపారు. ఈ మూడు రోజులలో వివిధ పార్టీల నుంచి మరియు స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 93 మంది జిమాడుగుల మండలం లో ఉన్న 15 ఎంపీటీసీ స్థానాలకు గాను నామినేషన్ దాఖలు చేశారని తెలియజేశారు.

## కూటమి అభ్యర్థిగా ఎంపీటీసీ నామినేషన్ వేసిన-- కోలా సత్తిబాబు



**మామిడికుదురు అక్టోబర్ 23(మీ వార్త విలేఖరి రవి)** పాశర్లపూడి లంక కూటమి అభ్యర్థిగా మాజీ వైస్ ఎంపీపీ కోలా సత్తిబాబు ఈరోజు ఊరేగింపుగా బయలుదేరి మామిడికూదురు ఎంపీడీవో ఆఫీసు నందు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తెలగారెడ్డి బుల్లి నాగేశ్వరరావు, కుడుపూడి సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ తెలగారెడ్డి సూర్య ప్రకాశరావు, మాజీ ఎంపిటిసి చెరుకూరి పార్వతి దేవి సత్తిబాబు, పొలమూరి వెంకట్ లక్ష్మి సత్యనారాయణ, మార్కెట్ డైరెక్టర్ పితాని వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ కుడుపూడి వెంకటేశ్వరరావు, సొసైటీ మాజీ అధ్యక్షులు కోలా సత్యనారాయణ, బయ్యా రామారావు,విప్పర్తి సుధాకర్, మంచాల శ్రీను,గోనుపాటి గిరిబాబు, పెదమల్లు బాబ్జి , బోర్సు చంటి, ఆటో శివ, గుత్తుల ప్రసాద్,ఇంజే రవి కుమార్, కోలా శీను, చెరుకూరి శీను,బొరుసు బాబి, భూపతి చిట్టిబాబు,కోలా గంగా,కోలా యేసు, చెరుకూరి శీను,జి కాశి,ఆకుల యేసుబాబు,అడ్డాల అయ్యప్ప మరియు పార్టీ సీనియర్ నాయకులు, కూటమి కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వైసీపీ జడ్పిటిసి అభ్యర్థి నల్లమిల్లి అంజిరెడ్డి ఎన్నికల ప్రచారం



**పెంటపాడు అక్టోబర్ 23 (మీ వార్త ప్రతినిధి)** మండలంలోని పెంటపాడు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి నల్లమిల్లి విజయానంద రెడ్డి (అంజిరెడ్డి) శుక్రవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామంలోని నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావాలంటే నేడు స్థానిక ఎన్నికలలో తమ సత్తాను చాటాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జడ్పిటిసిగా తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ పూర్తిగా తన సేవలను అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ప్రసాద్ రెడ్డి, కర్రీ వరహాల రెడ్డి, వెలగల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో విజయమే లక్ష్యం



వైసిపి ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు అన్నారు. శుక్రవారం తాడేపల్లిగూడెంలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో తాడేపల్లిగూడెం మండలం, పెంటపాడు మండలం నాయకులు, కార్యకర్తలతో ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ప్రజలతో పార్టీ నాయకులు మమేకమవుతూ పార్టీకి మద్దతు పెరిగేలా కృషి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, వారికి అండగా నిలవాలన్నారు. పార్టీ ఆశయాలను, జగన్మోహన్ రెడ్డి సిద్ధాంతాలను ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వైసీపీ శ్రేణులంతా ఐకమత్యంతో రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వింజరం పంచాయతీలో వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నుంచి పలు కుటుంబాల చేరికలు



**కుకునూరు అక్టోబర్ 23 (మి వార్తా ప్రతినిధి)** కుకునూరు మండలం వింజరం పంచాయతీలో టీడీపీ నుంచి పలు కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వింజరం పంచాయతీ కన్వీనర్ రమేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని నాయకులు స్వాగతించారు.ఈ కార్యక్రమంలో వసంత్ , నాకిరాకంటి నరసింహరావు , ప్రవీణ్ , అనుమల్ల సత్యనారాయణ , హరీష్ , మాగంటి సీనయ్య , కుకునూరు దుర్గయ్య , మహేష్ , రాజేష్ ,రాయి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.ఇట్లు..వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వింజరం పంచాయతీ, కుకునూరు మండలం

## శ్రీ కరుమారి అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు



**మచిలీపట్నం అక్టోబర్ 23(మీ వార్త ప్రతినిధి)** బచ్చుపేట లో వేం చేసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ కరుమారి అమ్మవారి ఆలయం లో శు క్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి రోజున సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి అనుజ్ఞ ప్రకారం శుక్రవారం స్వామి వారి భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను తిలకించారు.

## కూటమి అమలాపురం రూరల్ జెడ్పీటీసీ అభ్యర్థిగా లింగోలు నాగ పావని నామినేషన్

భారీ ర్యాలీతో నామినేషన్ కేంద్రానికి చేరుకున్న జనసేన శ్రేణులు



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్, 23** అమలాపురం కూటమి పార్టీ తరపున అమలాపురం రూరల్ జెడ్పీటీసీ అభ్యర్థినిగా జనసేన పార్టీ నాయకుడు లింగోలు పండు సతీమణి లింగోలు నాగ పావని శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అమలాపురానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్న జనసేన శ్రేణులు నాగ పావనికి సంఘీభావం తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో నామినేషన్ కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా జనసేన పార్లమెంటరీ సమన్వయకర్త యాళ్ళ నాగ సతీష్, ఎన్డీఏ కూటమి అమలాపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నల్లా శ్రీధర్ తదితరులు లింగోలు నాగ పావనిని అభినందించారు. ఆమెకు తమ మద్దతు, శుభాకాంక్షలు తెలియజేశారు.ం

## ఎట్టకేలకు ముగిసిన నామినేషన్ల పర్వం.



**రౌతులపూడి అక్టోబర్ 23 :( మీ వార్త న్యూస్ ప్రతినిధి)** రౌతులపూడి మండలంలో గత మూడు రోజుల నుండి జరుగుతున్న ఎం పి టి సి మరియు జెడ్పీటీసీల స్థానాలకు నామినేషన్ల పర్వం ముగిసింది. మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలకు 81 మంది అభ్యర్థులు నామినేషన్ల వేసినట్లు ఎన్నికల అధికారికె సూరిబాబు తెలియజేశారు. అధికార తెలుగుదేశం పార్టీ నుండి 30 నామినేషన్ల రాగా, ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి అత్యధికంగా 38 నామినేషన్లు, జనసేన పార్టీ నుండి- 5, బిజెపి పార్టీ నుండి -3, నామినేషన్లు వేశారు. అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులు అయిదు చోట్ల నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. నామినేషన్ పత్రాల పరిశీలన 24వ తేదీ శనివారం గ్రామాల వారిగా నిర్వహిస్తామని ఎన్నికల అధికారి తెలిపారు. జడ్పిటిసి స్థానానికి ముగ్గురు పోటీలో నిలవడంతో ఆసక్తికర వాతావరణ నెలకొంది.

## పెంటపాడు మండలంలో 19 ఎంపీటీసీ స్థానాలకు 92 మంది నామినేషన్లు దాఖలు



**పెంటపాడు అక్టోబర్ 23 (మీ వార్త ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పెంటపాడు మండలంలోని 19 ఎంపిటిసి స్థానాలకు గాను మూడు రోజులుగా కొనసాగిన నామినేషన్ల ప్రక్రియలో 92 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం ప్రభాకర్ శుక్రవారం మీ వార్త విలేకరికి తెలిపారు. నామినేషన్ల తొలిరోజు బుధవారం 22, రెండవ రోజు గురువారం 39, మూడవ రోజు శుక్రవారం 31 మంది మొత్తం కలిపి 92 నామినేషన్లు ఆయన వచ్చినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో జనసేన-27, టిడిపి-16, బిజెపి-5, వైయస్సార్సీపి-40, సిపిఐ(ఎం)-2, స్వతంత్రులు-2 మంది వివిధ పార్టీల నుంచి 92 మంది నామినేషన్ దాఖలు చేసినట్లు ఆయన వివరించారు. ఆర్వో తో పాటు ఎంపీడీవో ముప్పిడి వెంకటేశు, తహసీల్దార్ వై రవికుమార్ ఉన్నారు.

## ఉప్పలగుప్తం జెడ్పి టీసి కాంగ్రెస్ అభ్యర్థిని గా వాకపల్లి సువర్ణ,



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్,** 23ఉప్పలగుప్తం జెడ్ పి టి సి కాంగ్రెస్ అభ్యర్థినిగా. "వాకపల్లి సువర్ణ" నామినేషన్ దాఖలుచేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ వాకపల్లి రాంబాబు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,దామిశెట్టి జయ ఫాల్గొ న్నారు.

## శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో అన్న ప్రసాద వితరణ



**గుడివాడ అక్టోబర్ 23(మీ వార్త ప్రతినిధి )** కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈరోజు శుక్రవారం కావుట వలన అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు అన్నప్రసాద వితరణకు సహకరించిన దాతలు గుడివాడ వాస్తవ్యులు డా×× శ్రీ బి .నాగేశ్వర రావు శ్రీమతి లక్ష్మీ రమణ కుమారి దంపతులు మరియు కుటుంబ సభ్యులచే అన్న ప్రసాద వితరణ జగినది. అని దేవస్థాన చైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహనరావు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ఒక ప్రకటనలో తెలియజేసినారు .

## దామరచర్లఉప్పేరు ఎంపీటీసీ అభ్యర్థిగా అవులూరి శ్రీను నామినేషన్



**కుకునూరు అక్టోబర్ 23 (మి వార్తా ప్రతినిధి)** ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలోని దామరచర్లఉప్పేరు ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవులూరి శ్రీను నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తాంద్ర రాజేష్ ఆధ్వర్యంలో ఆయన నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.ఈ సందర్భంగా అవులూరి శ్రీను మాట్లాడుతూ, దామరచర్లఉప్పేరు పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.ముఖ్యంగా, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడం, స్థానిక ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటూ, ప్రజలతో కలిసి పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. దామరచర్లఉప్పేరు ఎంపీటీసీ అభ్యర్థిగా తనకు ప్రజలందరూ ఆదరాభిమానాలు అందించి, తమలో ఒకరిగా భావించి, అఖండ మెజారిటీతో గెలిపించాలని అవులూరి శ్రీను మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేశారు

## జడ్పీటీసీ జనసేన అభ్యర్థిగా యర్ణం సరోజినీ నామినేషన్ దాఖలు



**కుక్కునూరు, అక్టోబర్ 23 (మి వార్తా ప్రతినిధి)** జడ్పీటీసీ అభ్యర్థిగా జనసేన పార్టీ తరఫున యర్ణం సరోజినీ శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేశారు. జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ, బి జె పి పార్టీలు బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థిగా ఆమె బరిలో నిలిచారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంతో కుక్కునూరు జనసేన పార్టీ తరఫున జడ్పీటీసీ అభ్యర్థిగా యర్ణం సరోజినీ ఎన్నికల బరిలో నిలవడంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం ఆయన అడుగులు వేస్తున్నారు. స్థానికంగా కూడా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జనసేన కావడంతో గ్రామాల అభివృద్ధి , కనీస మౌలిక సదుపాయాలు వంటివి యర్ణం సరోజిని గెలిస్తే మండల అభివృద్ధి జరుగుతుంది అని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎంపీటీసీ అభ్యర్థిని కట్టా నాగ తిరుమల,జడ్పీటీసీ అభ్యర్థిని కాగిత లక్ష్మీ నాగేశ్వరరావు



**పెడన అక్టోబర్ 23(మీ వార్త ప్రతినిధి)** కొంకేపూడి ఎంపీటీసీ, పెడన జడ్పీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం,పెడన: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొంకేపూడి ఎంపీటీసీ అభ్యర్థిని కట్టా నాగ తిరుమల, పెడన జడ్పీటీసీ అభ్యర్థిని కాగిత లక్ష్మీ నాగేశ్వరరావు ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా గ్రామంలోని ఇళ్లకు వెళ్లి ప్రజలను కలుసుకుంటూ తమ అభ్యర్థిత్వాన్ని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమవుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా స్థానికులను కలుసుకుని ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థులు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ కు గాయాలు...

మానవత్వం చాటుకున్న కోట హనుమంతురావు



**అమలాపురం, అక్టోబర్ 23 ( మీ వార్త విలేఖరి ):** కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామానికి చెందిన సాపే రాజబాబు అమలాపురం నుండి వస్తుండగా నడిపూడి లాకుల వద్ద శునకం అడ్డురావడం తో తీవ్రంగా గాయపడ్డారు. అదే సమయం లో అటుగా వెళుతున్న అంబాజీపేట మండలం ఇరుసు మండ గ్రామానికి చెందిన కోట హనుమంతురావు స్పందించి ప్రధమ చికిత్స చేసిన అనంతరం ఆయనను అమలాపురం కిమ్స్ ఆసుపత్రి కి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.ఈ సందర్భంగా హనుమంతురావు ను వారి కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు అభినందించారు.

# అఫిడవిట్ చాలు,ఆస్తి పత్రాలు అక్కర్లేదు




**కోరుకొండ ఎంపీడీవో కార్యాలయం ఆకస్మిక తనిఖీ**

**నామినేషన్ల పరిశీలనలో కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టత**

**కోరుకొండ అక్టోబర్ 23 (మీ వార్త ప్రతినిధి)**నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు తమ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌లో పేర్కొంటే సరిపోతుందని, సంబంధిత రిజిస్ట్రేషన్ లేదా యాజమాన్య పత్రాలు సమర్పించాల్సిన నిబంధన ఏదీ లేదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కీర్తి చేకూరి స్పష్టం చేశారు. కోరుకొండ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రం, సహాయ కేంద్రాన్ని (హెల్ప్ డెస్క్) శుక్రవారం ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందితో కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ.. అభ్యర్థులు అడిగే సందేహాలపై ఆరా తీశారు. ఉదాహరణకు ఒక అభ్యర్థి తనకు వంద ఎకరాల భూమిఉన్నట్లుఅఫిడవిట్‌లోరాస్తే, దానికి సంబంధించిన దస్తావేజులు సమర్పించాలా అనిఎవరైనాఅడుగుతున్నారా?అని సిబ్బందిని ప్రశ్నించారు. అఫిడవిట్‌లో స్వయంగా డిక్లేర్ చేస్తే చాలని, ప్రత్యేకంగా ఎలాంటి ఆస్తి దస్తావేజులు జతచేయాల్సిన పనిలేదని నిబంధనలనువివరించారు. నామినేషన్లువేసేందుకువచ్చేఅభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు, గందరగోళం తలెత్తకుండా హెల్ప్ డెస్క్ ద్వారాస్పష్టమైనసమాచారంఅందించాలని,ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా పూర్తిచేయాలనిఅధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీపురం ఎంపీటీసీ బరిలో రంబాల నాగేశ్వరరావు

**వైసీపీ అభ్యర్థిగా ఘనంగా నామినేషన్ దాఖలు**

**సీపీఎం, కాంగ్రెస్ పార్టీల సంపూర్ణ మద్దతు**



ఎటపాక, అక్టోబర్ 23 (మీ వార్త ప్రతినిధి): ఎటపాక మండలం లక్ష్మీపురం ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రంబాల నాగేశ్వరరావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. సీపీఎం, కాంగ్రెస్ పార్టీల మద్దతుతో ఆయన ఎన్నికల బరిలోకి దిగారు. మధ్యాహ్నం 2 గంటలకు మండల కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. పాలరాజుకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.

**స్థానికంగా ఆసక్తి రేపుతున్న రాజకీయ సమీకరణాలు**

లక్ష్మీపురం ఎంపీటీసీ స్థానానికి పోటీ చేస్తున్న రంబాల నాగేశ్వరరావుకు సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు బాహాటంగా బలపరచడంతో స్థానిక రాజకీయాల్లో ఈ పరిణామం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. విపక్షాలు ఏకతాటిపైకి రావడంతో ఎన్నికల పోరు మరింత ఆసక్తికరంగా మారింది. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణల అనంతరం తుది అభ్యర్థులపై స్పష్టత రానుండగా, గ్రామంలో ప్రచార వేడి అప్పుడే మొదలైంది.

**గ్రామాభివృద్ధే ప్రధాన ఎజెండా**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, తాగునీరు, అంతర్గత రహదారులు, పారిశుద్ధ్యం మెరుగుపరచడమే కాకుండా విద్య, వైద్య రంగాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకే బరిలో నిలిచినట్లు స్పష్టం చేశారు.

**భారీగా తరలివచ్చిన శ్రేణులు**

ఈ నామినేషన్ కార్యక్రమంలో నాయకులు గోసు ప్రశాంత్ (చింటూ), నవనాసి శ్రీనివాసరావుతో పాటు వైసీపీ, మద్దతుదారులైన సీపీఎం, కాంగ్రెస్ పార్టీల స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ అభ్యర్థులను గెలిపించండి

**కృష్ణవరం ఎంపీటీసీగా సున్నం పున్నమ్మ**

**లక్ష్మీపురం ఎంపీటీసీగా వాసం రాము నామినేషన్ దాఖలు**

**అభ్యర్థులకు వైఎస్సార్‌సీపీ సంపూర్ణ మద్దతు**

**తరలివచ్చిన ఉభయ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు**



**ఎటపాక, అక్టోబర్ 23 (మీ వార్త ప్రతినిధి):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం ప్రజల పక్షాన నిలిచి పోరాడే సీపీఐ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కృష్ణవరం, లక్ష్మీపురం ఎంపీటీసీ స్థానాలకు వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీపీఐ అభ్యర్థులుగా సున్నం పున్నమ్మ (కృష్ణవరం), వాసం రాము (లక్ష్మీపురం) శుక్రవారం ఎటపాక మండల కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నియోజకవర్గంలో పేద, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, ప్రజా సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు సాగిస్తున్న సీపీఐ అభ్యర్థులకు ప్రజలు పూర్తి మద్దతు ప్రకటించి విజయవంతం చేయాలని కోరారు. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ఈ అభ్యర్థులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని స్పష్టం చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ, సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు, డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కార్యదర్శి ఆకుల దయాకర్, కృష్ణవరం మాజీ సర్పంచ్ కుర్సం కృష్ణ, ఎస్టీ సెల్ కార్యదర్శి చిచ్చడి రామారావు, నాయకులు సున్నం శ్రీను, వరద బ్రహ్మం, పూస రాఘవులు, పద్దం సత్తెమ్మ, పిడియాల రంగమ్మ, గడ్డం వెంకటేశ్వర్లు, చింత సన్యాసిరావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మూడేండ్లయినా ముచ్చట లేదు..

## ఊసే లేని హనుమకొండ కొత్త బస్ స్టేషన్ నిర్మాణం

**హనుమకొండ, :** వరంగల్ రెండో రాజధాని అని మంత్రులు పదేపదే చెబుతున్న ప్రకటనలకు, అభివృ ద్ధిలో ప్రభుత్వ తీరుకు పొంతన కుదరడం లేదు. రవాణాలో కీలకమైన హనుమకొండ బస్ స్టేషన్ కొత్త భవనం నిర్మాణంలో కాంగ్రెస్ సర్కారు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నది. ప్రతి రోజూ 3 లక్షల మంది రాకపోకలు సాగించే ఈ బస్టాండ్ కొత్త భవన నిర్మాణాన్ని పట్టించుకోవడంలేదు. అధికారంలోకి వచ్చి మూడేండ్లు పూర్తవుతున్నా ఒక్క ఇటుకైనా పెట్టలేదు. దీని నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.83 కోట్లు మంజూరు చేసింది. 2023 అక్టో బర్లో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పనులు మొదలు కాలేదు. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. మూడేండ్లు పూర్తవుతున్నా దాని ముచ్చటే మరిచింది. పట్టించుకోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు: ఉమ్మడి జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పట్టించుకోకపో వడంతో హనుమకొండ బస్టేషన్ కొత్త భవన నిర్మాణ పనులు మొదలు కావడంలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన పనులను పూర్తి చేసే విషయంలోనూ కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తు న్నది. అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు లేదు. పాత పనులను పూర్తి చేసేందుకు మంజూరైన నిధులను విడుదల చేయడం లేదు. లక్షల మంది ప్రయాణికులతో కిక్కిరిసిపోయే హనుమకొండ బస్ స్టేషన్ ప్రస్తుతం దయనీయంగా ఉన్నది. ఎలాంటి వసతులు లేక



ప్రయాణికులు ఇబ్బంది. పడుతున్నారు. మహిళా ప్రయాణికులు అవస్థలు చెప్పలేని విధంగా ఉన్నా యి. టాయిలెట్స్ వసతి లేదు. తాగునీరు అసలే ఉండడంలేదు. పండుగ సమయాల్లో రోజువారీ కంటే రెట్టింపు సంఖ్యలో ప్రయాణికులు వస్తుం టారు. బస్సుల కోసం నిల్చునేందుకు వారికి స్థలం సరిపోవడం లేదు. శిథి లావస్థలో ఉన్న ప్రస్తుత భవనానికి మరమ్మతులు చేసినా ఉపయోగం ఉండ దని, కొత్తది నిర్మిస్తేనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని అధికారులు చెబుతున్నారు. వాటి నిర్మాణ పనులు అస్సలు మొదలు కావడంలేదు. రద్దీ ఫుల్.. వసతులు నిల్: హనుమకొండ బస్ స్టేషన్ ప్రస్తుత భవనం 1974లో ప్రారంభ మైంది. 16 ఎకరాల విస్తీర్ణం ఉన్నా భవనం చిన్నగా ఉండడంతో రద్దీకి అనుగుణంగా వసతులు లేవు. 1990లో మరో కొత్త భవనాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ప్రయాణికులు వేల రెట్లు, వందల బస్సులు పెరి గాయి. పార్కింగ్ సౌకర్యం లేదు. ప్రస్తుత భవనం పెచ్చు లూడి శిథిలావస్థలో ఉన్నది. ఇక్కడి నుంచి ప్రతి రోజూ 1500 బస్సులు వేల సర్వీసులతో 3 లక్షల మంది ప్రయా ణిస్తుంటారు. పండుగ సీజన్లు? సోమవారం, శనివా రాల్లో 350 బస్సులు నడుస్తున్నాయి. రోజురోజుకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నది. వరంగల్-హైదరా బాద్ రూట్లో బస్సులు సరిపోకపోవడంతో వందల ప్రైవేటు వాహనాల్లో ప్రయాణికులు వెళ్తుంటారు. రద్దీ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక వసతు లతో బస్ స్టేషన్ భవన నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.85 కోట్లు మంజూరు చేసింది. స్మార్ట్ సిటీలో భాగంగా హనుమకొండ బస్టాండు కొత్త భవనం నిర్మించేలా ఆర్టీసీ ప్రతి పాదనలు

## హార్టికల్చర్ బి.ఎస్సీ (హానర్స్) మూడో విడత కౌన్సెలింగ్



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 23 (మీ వార్త ప్రతినిధి)** డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో హార్టికల్చర్ బి.ఎస్సీ (హానర్స్) ప్రవేశాలకు సంబంధించి రెండు విడతలు ఆన్ లైన్ లో పూర్తయ్యాయి. మూడో విడత ముఖాముఖి కౌన్సెలింగ్ ఈరోజు వెంకటరామన్నగూడెంలోని పరిపాలన భవనంలో జరిగింది. మొత్తం 548 సీట్లకు (5 ప్రభుత్వ + 4 ప్రైవేట్ అనుబంధ కళాశాలలు) ఏపీ ఈఏపీసెట్ ర్యాంకు ఆధారంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ ఎం. మాధవి తెలిపారు. కౌన్సెలింగ్ రేపు కూడా కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ బి. ప్రసన్నకుమార్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్.ఎస్. విజయ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కునూరు మండలంలో జడ్పీటీసీ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు..!



**కుకునూరు అక్టోబర్ 23 (మి వార్తా ప్రతినిధి)** కుక్కునూరు మండలంలో జడ్పీటీసీ అభ్యర్థుల ఈరోజు మండల పార్టీ అధ్యక్షులు తాండ్ర రాజేష్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ అభ్యర్థులుగా చిలక రాణి భానుప్రసాద్, రెండో అభ్యర్థిగా గద్దల భవాని రాము నామినేషన్లు దాఖలు చేశారు...ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు మల్లేలా చంటి నాయుడు , కుక్కునూరు మండల ఉపాధ్యక్షులు మాదిరాజు వెంకన్నబాబు , యూత్ అధ్యక్షులు చేకూరి నవీన్ వర్మ ,కుచర్లపాటి చిన్న నరసింహ రాజు కుక్కునూరు మాజీ సర్పంచ్ వెల్పుల శ్రీనివాసరావు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## నామినేషన్ పర్వం ముగిసే నాటికి108 ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు





**కోరుకొండ అక్టోబర్ 23 (మీ వార్తప్రతినిధి)**
తూర్పుగోదావరిజిల్లారాజానగరంనియోజకవర్గం కోరుకొండ మండలంలో మూడవరోజు నామినేషన్ల పర్వం ముగిసే నాటికి 108 మంది ఎంపీటీసీ అభ్యర్థిత్వానికి నామినేషన్లు వేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి దేవరకొండ శ్రీనివాసరావు ఒక ప్రకటన ద్వారాతెలిపారు.మండలంలోని23 పంచాయతీల గ్రామాలకు గాను108మంది నామినేషన్ దాఖలు చేశారు.వారిలోవైఎస్ఆర్సిపి నుండి 47మంది,జనసేన నుండి25, తెలుగుదేశం పార్టీ నుండి 24, బిజెపి నుండి4, బీఎస్పీ నుండి 1, స్వతంత్ర అభ్యర్థులుగా 6,నామినేషన్లు వేశారని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో బి అశోక్ కుమార్ఉన్నారు.నామినేషన్ల పర్వం ప్రశాంతంగా జరిగే విధంగా జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి సూచనలతో, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి విఎస్ మూర్తి పర్యవేక్షణలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ శివాజీ ఆధ్వర్యంలో స్థానిక సిబ్బందితో కట్టుదిట్టమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసి ఎవరు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకుతావియ్యకుండా పర్యవేక్షించారు.

## మామిడికుదురు జడ్పీటీసీకి కూటమి మూడు పార్టీల అభ్యర్థుల నామినేషన్లు

**మామిడికుదురు( మీ వార్త విలేఖరి రవి)** అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు జడ్పీటీసీ స్థానం ఎస్సీ మహిళలకు రిజర్వ్ కావడంతో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.జనసేన తరఫున నగరం ఏఎంసీ చైర్మన్ పెనుమాల లక్ష్మి గురువారం నామినేషన్ దాఖలు చేయగా, టీడీపీ తరఫున రాష్ట్ర అధికార ప్రతినిధి, రాజోలు పార్టీ ఇంచార్జి గొల్లపల్లి అమూల్య, బీజేపీ తరఫున మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమ కుమార్తె కృష్ణ శ్రీవల్లి శుక్రవారం నామినేషన్లు సమర్పించారు. ఒకే జడ్పీటీసీ స్థానానికి కూటమిలోని మూడు పార్టీల నుంచి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల ఉపసంహరణ, తుది అభ్యర్థుల జాబితా వెలువడే వరకు ఈ స్థానంలో తదుపరి పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

## గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి పనులు

**సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలి**

**ములుగు :** గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ శాఖాధికారి వికాస్ మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాలలో సోలార్ లైట్ల ఏర్పాటు, బోర్ల తవ్వకం, రహదారుల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు అవసరమైన అటవీ శాఖ అనుమతులపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి అనుమతుల కోసం పూర్తి వివరాలతో



## రోమియో జూలియట్' మూవీ రొమాంటిక్ యాక్షన్ పోస్టర్

హర్షిత్, విశాఖ ధిమాన్ జంటగా నటిస్తున్న 'రోమియో జూలియట్' సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. భార్గవ్ మాచర్ల రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ సమర్పిస్తుండగా, నవరస ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సుందీప్ ఎన్, వెంకటేశ్వరరావు చల్లగుళ్ల నిర్మిస్తున్నారు.

దసరా పర్వదినం సందర్భంగా మేకర్స్ ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 'రోమియో జూలియట్' నవంబర్ 13న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ రొమాన్స్, యాక్షన్ అంశాల కలయికతో ఆకట్టుకుంటోంది.పోస్టర్‌లో హర్షిత్ సన్‌గ్లాసెస్ ధరించి, చేతిలో గన్‌తో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. విశాఖ ధిమాన్ ఎరుపు రంగు దుస్తుల్లో అందంగా కనిపిస్తున్నారు. చుట్టూ ముళ్ల తీగలు, ఎర్ర గులాబీలు, గాలిలో ఎగురుతున్న పూలరేకులు కనిపిస్తున్నాయి. బుల్లెట్లు పోస్టర్‌కు యాక్షన్ ఫీల్‌ను తీసుకొస్తే, గులాబీలు, ఎరుపు రంగు రొమాంటిక్ కోణాన్ని హైలైట్ చేస్తున్నాయి.

ఇప్పటికే రెబల్ స్టార్ ప్రభాస్ విడుదల చేసిన ఈ సినిమా 'స్టోరీ రివీల్' గ్లింప్స్ కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ట్యుయేషన్‌షిప్స్, క్యాజువల్ రిలేషన్‌షిప్స్, బ్రేకప్స్, యువ జంటల మధ్య మారుతున్న సంబంధాలను 'రోమియో జూలియట్' ప్రజెంట్ చేయనుంది. నేటి యువత తమ ప్రేమ సంబంధాల్లో ఎదుర్కొంటున్న అనుభవాలు, ఆలోచనలకు అద్దం పట్టే కథతో జెన్-జెడ్ ప్రేక్షకులని అలరించేలా వుంటుంది.

ఈ సినిమాలో వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

భార్గవ్ మాచర్ల, ప్రశాంత్ రాగతి కథను అందించగా, గోపీసుందర్ సంగీతం సమకూరుస్తున్నారు. అభిరాజ్ నాయర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, యువ కిరణ్ ఎడిటింగ్ . కార్తా ప్రొడక్షన్స్ ధీరజ్ పొనుగోటి, ప్రకీర్తి ఉప్పలపాటి ప్రొడక్షన్ డిజైనర్స్.

నటీనటులు: హర్షిత్, విశాఖ ధిమాన్, వైవా హర్ష, సిరి హనుమంత్, ప్రసాద్ బెహరా, ప్రభాస్ శ్రీను, అజయ్ ఘోష్, అజయ్



## రియాలిటీ' మూవీ నుంచి వీడియో సాంగ్ 'భజ గోవిందం' రిలీజ్

ప్రామిసింగ్ హీరో కిరణ్ అబ్బవరం తన ప్రతిష్టాత్మక చిత్రం 'రియాలిటీ'తో నిత్యజీవితంలోని సహజమైన భావోద్వేగాలను, మన చుట్టూ ఉండే చిన్న చిన్న ఆనందాలను అందంగా ప్రజెంట్ చేయడానికి సిద్ధమవుతున్నారు. 'క', 'కె-రాంప్' చిత్రాల విజయాలతో జోరుమీదున్న ఆయన, ఈ సినిమాకు హీరోగా నటించడంతో పాటు కథ, స్క్రీన్‌ప్లే అందించి దర్శకత్వం కూడా వహిస్తున్నారు. తన కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సుధాకర్ చాగంటి నిర్మిస్తుండగా, సురేష్ యెర్రా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మేకర్స్ తాజాగా ఈ సినిమా సంగీత ప్రయాణాన్ని ప్రారంభిస్తూ తొలి పాట 'భజ గోవిందం' ఫుల్ వీడియోను విడుదల చేశారు. గతంలో విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన లభించగా, ఈ పాట సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచుతోంది. 'రియాలిటీ' జీవితానికి ఆంథమ్‌లా నిలిచే ఈ పాట, జీవితంలోని చిన్న చిన్న విషయాల్లోనే ఆనందాన్ని వెతుక్కోవాలనే సినిమా ప్రధాన సందేశాన్ని అందంగా ఆవిష్కరిస్తోంది. భీమ్స్ సిసిరోలియో ప్రశాంతమైన, భక్తిభావంతో కూడిన మెలోడీని స్వరపరిచారు. సనారే అందించిన అర్థవంతమైన సాహిత్యం మన దగ్గర ఉన్నదానితో సంతృప్తిగా ఉండటం, మనం చేసే పనిని ప్రేమించడం, స్వయంగా ఎదగడం ఎంత ముఖ్యమో తెలియజేస్తోంది. జీవితంలోని బాధ్యతల మధ్య మన కోసం మనం కొంత సమయాన్ని కేటాయించుకోవాల్సిన అవసరాన్ని కూడా ఈ పాట గుర్తుచేస్తోంది. వైకోమ్ విజయలక్ష్మి వాయిస్ పాటకు ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన అనుభూతిని అందించింది. సంగీతానికి తగ్గట్టుగా రూపొందించిన విజువల్స్‌లో పల్లెటూరి జీవితంలోని అందం కనిపిస్తుంది. కిరణ్ అబ్బవరం హోటల్ నడుపుతూ, స్నేహితులు, కుటుంబ సభ్యులతో విలువైన క్షణాలను ఆస్వాదించే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. ఆయన సహజమైన నటన, హావభావాలు రోజువారీ జీవితంలోని చిన్న చిన్న సంఘటనలకు ప్రత్యేకమైన అందాన్ని తీసుకొచ్చాయి. ప్రతి సన్నివేశం నిజ జీవితానికి దగ్గరగా, మనసుకు హత్తుకునేలా ఉంది. ఆకట్టుకునే సంగీతం, ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే భావోద్వేగాలతో 'భజ గోవిందం' 'రియాలిటీ' సినిమాకు తగిన ఆంథమ్‌గా నిలుస్తోంది.

# జడి సినిమా గ్లింప్స్ విడుదల..

ఒడియాలో ఘన విజయం సాధించిన 'జడి చిత్రాన్ని మెగా ప్రొడక్షన్స్ అధినేత ఉడుగుల అశ్విని కుమార్ గౌడ్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. శ్రీయాన్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాజల్ రే నిర్మించిన ఈ చిత్రానికి దిబ్య జ్యోతి ఉదయ సింగ్ రచన, దర్శకత్వం వహించారు. సైలేంద్ర సమంతరాయ్, ప్రియంబద స్వైన్, ఆకాశ్ హోతా ప్రధాన పాత్రల్లో నటించగా.. సుశాంత్ దాస్ మహాపాత్ర, రబి మిశ్రా, బాలకృష్ణ నాయక్, కృష్ణ రౌత్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం కామెడీ క్రైమ్ డ్రామాగా తెరకెక్కింది. తాజాగా తెలుగు ప్రమోషన్స్‌లో భాగంగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ చూస్తుంటే.. ఈ కథ గ్రామీణ నేపథ్యంలో సాగుతుంది. కాలేజీ యువకుల మధ్య స్నేహం, అనుబంధాలతో ప్రారంభమై.. ప్రేమకథగా మారుతూ, స్నేహితుల మధ్య తలెత్తే విభేదాలు, సంఘర్షణలను ఆసక్తికరంగా పరిచయం చేస్తుంది. ప్రేమకథకు మించి జీవితంలోని విభిన్న భావోద్వేగాలు, బంధాలను ఈ చిత్రం ఆవిష్కరించనుంది.






## 'జో జో' కాషన్ 2 సినిమా ఇంట్రెస్టింగ్ వీడియో రిలీజ్

హీరో, హీరోయిన్‌ని ప్రేమిస్తానంటాడు.. దానికి బదులుగా"పడుచు పిల్ల కానొస్తే... ఓ నాలుగు దినాలు వెనక పడి... పని కానిచ్చుకొని... పారిపోయే టైపా? ఇష్టపడిన పిల్లని దాని బాధ్యతలతో సహా పెళ్ళి చేసుకొని దాన్ని జీవితాంతం మోసెంత గుండకాయ ఉన్న మొగోడి టైపా అని" ఆ పిల్ల ప్రశ్నిస్తాది .. దానికి హీరో బదులిస్తూ.. "సత్య ప్రమాణికంగా చెబుతున్నా ఒకతూరి మాట ఇచ్చినానంటే మడమ తిప్పని వంశం మాది... బాలయ్య బాబు టైపు" అని హీరో గడుసుగా సమాధానం ఇస్తాడు. హీరోయిన్ మరి హీరోని ప్రేమిస్తాదా! అని తెలియాలంటే మాత్రం 'జో జో" సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. కృష్ణ కమల్ , మహి హీరో హీరోయిన్లుగా రూపొందుతోన్న రూరల్ కామెడీ డ్రామా 'జో జో'. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా ప్రముఖ దర్శకుడు దేవకట్టా సమర్పణలో కిరణ్ జయ్ కుమార్ దర్శకుడిగా రూపొందుతోంది. విజయం బ్యానర్‌పై విజయ్ కృష్ణ లింగమనేని ఈ సినిమాను నిర్మిస్తున్నారు.